


సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 11 ఫిబ్రవరి 2025 13 పేజీలు



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బీఆర్ఎస్

# లోపాయికారి ఒప్పందం

- బడ్జెట్లో రాష్ట్రానికి రూపాయి తెలేని వ్యక్తి బండి సంజయ్
- ఓటు ద్వార కాంగ్రెస్‌కు బాసటగా ఉండాలి
- నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తాము
- నీటి పారుదల శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి
- హాజరైన మంత్రులు జూపల్లి కృష్ణారావు,సీతక్క, కొండా సురేఖ,శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ఇతరులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నరేంద్ర మోడీకి లోపాయికారి ఒప్పందంగా కేసీఆర్ వ్యవహరిస్తున్న ఎన్నిక ఇది..బీఆర్ఎస్ బరిలో ఉంటే డిపాజిట్ రాదని తెలుసుకున్న కేసీఆర్ లోపాయికారి ఒప్పందంగా బీజేపీ కి ఓటు వేయించే ప్రయత్నిస్తున్నరూ అని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కరీంనగర్, ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా కరీం నగర్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ హాజరైనారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన రేవంత్ రెడ్డికి ఓటు వేద్దామా..లేక పదేళ్లు నట్టేట (మిగతా 2లో)





## శోభాయమానంగా

# మహాశివరాత్రి వేడుకలు

- జాతర ఏర్పాట్లపై ఎస్పీతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం
- సమన్వయంతో మహా శివరాత్రి వేడుకలు విజయవంతం చేయాలి
- భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు జాతర నిర్వహణ

2లో...

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



## ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో

# కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతే

- కేసిఆర్ పాలన ఐఫోన్‌లా ఉంటే రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్‌లా ఉంది
- బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదు
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య జగిత్యాల**

కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చి పార్టీలు మారిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతే అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలన ఐఫోన్‌లా ఉంటే రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్‌లా ఉందని ఎద్దేవ చేశారు. ఐఫోన్‌కు, చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉంట దో కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అంత తేడా ఉందన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది కానీ సరిగ్గా పనిచే యదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించు కొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయట పెట్టడం (మిగతా 2లో)



# కోడి కూతకు ముందే కిక్కు

- బార్లను తలపిస్తున్న బెల్ట్‌లు
- గుట్టుగా గుడుంబా
- మృత్యువాత పడుతున్న సామాన్యులు
- ఎక్సైజ్ పోలీసులకు మాముళ్లేనా..?

**సూర్య మల్లాపూర్**

మద్యం ప్రియులు మందు కోసం ఉదయం 10గంటల వరకు వేచిచూడాల్సిన పనేలేదు. కోడి కూతకు ముందే అటు బెల్ట్ షాపులు, ఇటు గుడుంబా నిర్వహణ 24/7 తెరచే వుంచుతున్నారు. దింతో రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడే సామాన్య ప్రజల కాసులన్ని వ్యసనానకి ధారపోస్తున్నారు. ఒక్కో గ్రామంలో రెండు నుండి మూడు బెల్ట్ షాపులు బార్లను తలదన్నేల బహిరంగంగానే నిర్వహించి కల్తీ మద్యాన్ని కాస్టీ గా చేసి విక్రయిస్తున్నారు. చుక్క, ముక్క, తీరొక్క చిరు దిండ్లు అందిస్తూ బెల్ట్ షాపు వెనుక సిట్టింగ్ నిర్వహించడంతో తాగిన మత్తులో నా అంతటోడే లేడని అధిక ధరలకు కొంటున్న సామాన్యుడి జేబుకి చిల్లుపడుతోంది. ఇది ఇలా వుంటే మండల పరిధిలోనే గుడుంబా తయారీ స్థావరాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో గుడుంబాను నిరంతరం విక్రయిస్తున్నారు. గుడుంబా తయారికి కావాల్సిన పటిక బెల్లం, చెట్ల బెరడు, సంబంధిత ముడి సరుకులను ప్రభుత్వం నిషేధించింది తెలిసిందే. ముడి పదార్థాలు ఇప్పటికీ మార్కెట్‌లో అందుబాటులో వున్నాయా లేదంటే మత్తుకోసం ప్రాణాంతకమైన పదార్థాలను కలిపి తయారు చేసి విక్రయాలకు పాల్పడుతున్నారా తెలియాల్సి వుంది. మితిమీరిన మద్యమే ప్రాణాంతకం అందులోనూ కల్తీ కావడంతో యేటా సామాన్యులెందరో (మిగతా 2లో)



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

(మొదటి పేజి తరువాయి)

ముంచి రెండు కోట్ల ఉద్యోగాలు ఎగ్గొట్టి కేసీఆర్ మోడీ కలిసి పోరాడుతున్న అభ్యర్థికి ఓటు వేద్దామా పట్టభద్రులు తేల్చుకోవాలి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే కమిట్మెంట్..కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెట్టుకుంది అనడానికి ఆనాడు కరీంనగర్ వేదికగా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు.మోడీ కేసీఆర్ అధికారంలోకి రావడానికి అనేక కలబొల్లి కబుర్లు చెప్పారూ...ఇద్దరు కూడా ప్రజల్ని, నిరుపేదల్ని నట్టేట ముంచుతూ పదేళ్ల అధికారం చెలాయించారు.నీళ్లు నిధులు నియామకాలు అని చెప్పిన కేసీఆర్, రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన మోడీ పదేళ్లలో ప్రజలను నట్టేట ముంచారు.పదేళ్లు అధికారం లో ఉండి ఉన్న ఉద్యోగాలు పీకేసి ఏడాదిలో సగటున 5 వేల ఉద్యోగాలు ఇవ్వలేని బీ ఆర్ ఎస్ పార్టీ నినాదాన్ని తెంచుతూ నెలకు 5 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. మోసాలు..అబద్ధాలు చెప్పే అలవాటు కాంగ్రెస్ కు లేదు...బడ్జెట్లో రాష్ట్రానికి రూపాయి తెలేని వ్యక్తి బండి సంజయ్ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.నలుగురు ఎంపీలు ఎందుకు మోడీతో పోరాడి బడ్జెట్లో రూపాయి ఎందుకు తేలేదో జవాబు చెప్పాలి..అస్తమానం దేవుడి పేరు చెప్పే బీజేపీ పదేళ్లలో కేంద్రంలో ఓరగ పెట్టింది ఏమిటి..? తెలంగాణకు తెచ్చింది ఏమిటో చెప్పి ఓట్లు అడగాలి అని అన్నారు.బీజేపీ నాయకులకు ఓటేస్తే మాకేంటి లాభం అని పట్టభద్రులు నిలదీయాలి..ఆరు గ్యారంటీలతో పాటు ప్రతీ వాగ్దానం పూరించే దిశగా ముందుకు వెళ్తున్న తరుణంలో జరుగుతున్న ఎన్నిక ఇది...ఏడున్నర లక్షల కోట్ల అప్పులో కూర్చోబెట్టి పారిపోయి ఫామ్ హౌస్ కి



పరిమితమైన కేసీఆర్ అని అన్నారు.ఓటు ద్వార కాంగ్రెస్ కు బాసటగా ఉంటామని ఓటు ద్వారా పట్టభద్రులు తెలపాలి.సమర్ధవంతమైన మంత్రులు, నాయకులు ప్రజాదరణ కలిగిన నాయకులు కాంగ్రెసులో ఉన్నారు..అభివృద్ధి, సంక్షేమాలు రెండు కళ్ళ లాగ దూసుకెళ్తోంది అని అన్నారు.

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...**

ఏడాది పాలనలో పట్టభద్రులు అందరికీ ఎంతో మేలు జరిగింది 55 వేలు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.ఇంకో సంవత్సరంలో మరో 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గత పదేళ్లలో జరగని విధంగా డీ ఎస్సీ పెట్టి 10 వేల మంది టీచర్లను రిక్రూట్ చేశాం. ఉపాధ్యాయులకు పదేళ్లలో లేని పదోన్నతులు బదిలీలు కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్...ఉద్యోగుల విషయంలో గతంలో జీతాలు ఎప్పుడూ వస్తాయో తెలియని పరిస్థితి ఉండే..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాది నుండి ప్రతినెల ఒకటో తారీకు జీతాలు అందజేస్తున్నాం అని అన్నారు.రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇవ్వనుంది .కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తానని మాటిస్తున్ననని అన్నారు.

**మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...**

అరవై ఏళ్లుగా జరగని కులఘనన ఇతర అభివృద్ధి సంక్షేమాలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.రాష్ట్రాన్ని గడిచిన పదేళ్లలో అప్పుల కుప్ప చేసినా కూడా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిది...పదేళ్లలో బీ ఆర్ ఎస్ 50 వేల ఉద్యోగాలు ఇస్తే కేవలం ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ ులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ఇచిన కాంగ్రెస్ పార్టీ ఏ దేశానికి అయినా రాష్ట్రానికి అయినా శ్రీ రామ రక్ష కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు ఏ పార్టీకి లేదు అని అన్నారు. బీజేపీ ఎవరికి చేసిందేమీ లేదు..బీ ఆర్ ఎస్ అందరిని ముంచి కూర్చుందిపట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తి నరేందర్ రెడ్డి ,కౌన్సిల్ లో అందరికీ న్యాయం చేసే వ్యక్తి అని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ కరీంనగర్ అంటేనే కదన రంగం..ఐక్యతకు మారు పేరు కరీంనగర్ ...అభివృద్ధి అంటే ఏంటో ఏడాదిలో చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ ది బీజేపీ బిఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలు, నిరుద్యోగ సమస్య తీర్చలేదు.ఏడాదిలో చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు.11 ఏళ్లలో కేంద్రంలో బీజేపీ ఏమి చేయలేదు..కేవలం ఐక్యతను విడగొడుతున్నారు.. మంచితనం లేదు అని అన్నారు.ఉత్తర తెలంగాణ ప్రజల ఐక్యతను చాటాలి..నరేందర్ రెడ్డిని గెలిపించి కౌన్సిల్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారీగా నరేందర్ రెడ్డి అని అభిమానులు, అనుచరులు,నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శాసనసభ సభ్యులు ఎమ్మెల్సీలు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభాయమానంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఆధ్యాత్మిక శోభాయమానంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో, ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి జాతర కోసం అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్ ,సి.సి.టీ.వి.ల ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మహా శివ రాత్రి జాతర వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహిoచాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఫోన్ సిగ్నల్స్ సమస్య రాకుండా ఆపరేటర్లతో చర్చించి తాత్కాలిక టవర్ల ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ డిపోల నుంచి మొత్తం 857 స్పెషల్ బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. 20 లక్షల లీటర్ల నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. 500 మంది పారిశుధ్య సిబ్బంది అందు బాటులో ఉంటారని వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పేర్కొన్నారు. 8 అగ్నిమాపక వాహనాల తోపాటు ఇప్పటికే 260 సీసీ కెమెరాలు ఉండగా మరో 180 కెమెరాలు అందు బాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. 24 మంది గజ ఈత గాళ్లు సేవలు అందిస్తారని అధికారులు వివరించారు. 3 లక్షల లడ్డు ప్రసాదాలు సిద్ధంగా పెట్టనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు. జాతర సందర్భంగా గుడి చెరువు ప్రాంతంలో భక్తులకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు.గుడి చెరువు ప్రాంతంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జాతర విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి, ముఖ్య అతిథులకు వసతి సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తుల కోసం అవసరమైన మేర చలో పందిర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పందిరి దగ్గర అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ అఖీల్ మహాజన్ మాట్లాడుతూ, గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, త్రాగు నీటి సరఫరా ఉండాలని అన్నారు. తిప్పాపూర్ చౌరస్తా దగ్గర సాయంత్రం ఉండే మార్కెట్ జాతర సమయంలో ఉండకుండా ముందస్తు సమాచారం సంబంధిత వ్యాపారులకు అందజేయాలని ఎస్పి మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## కోడి కూతకు ముందే కిక్కు

(మొదటి పేజి తరువాయి)

మృత్యువాత పడుతున్నారు. ఇటీవల మండలంలోని ఓ గ్రామంలో మద్యానికి బానిసైన వ్యక్తి లివర్, కిడ్నీలు పూర్తిగా క్షీణించి ఆసుపత్రి ల పాలై పరిస్థితి విషమించడంతో చివరికి ప్రాణాలు కోల్పోయాడు. దింతో స్థానికులు మద్యం విక్రయిస్తున్న వారిని అడ్డుకుని అమ్మకాలు ఆపేయాలని లేదంటే అధికారులకు చెప్తామని హెచ్చరించినప్పటికి ఫలితం లేకపోయింది. బెల్ట్ షాపు, గుడుంబా విక్రయదారులు ఎక్సైజ్, పోలీసులు అంటే భయం లేదంటూ చట్టం తమ చుట్టమైనట్లు యదేచ్ఛగా అమ్మకాలకు పాల్పడుతున్నారు. మద్యం అమ్మకాలకు వేలంపాటలు నిర్వహించి సంబంధిత అధికారులకు ముడుపులు అప్పజెప్పడంతోనె నోరు మెదపరు ..చర్యలకు పెన్ను కదపరు అని మేదవి వర్గం బహిరంగంగానే చర్చిస్తునా న్రు. రికార్డుల్లో చూపించుకోవడానికి మాత్రమే నామ్కే వాస్తే దాడులు జరిపి ఆరునెలలకోసారి కొత్త బైండోవర్ జరిపినట్లు వ్యవహరించడం శరమాములే.. గతంలో అబ్కారి అధికారులు స్పందించకపోవడంతో పాతదామరాజ్ పల్లి గ్రామంలో ప్రజలే గుడుంబా అమ్మకాన్ని అడ్డుకుని ప్యాకెట్లను ఊరి మద్యలో పారబోసి నిరసన ప్రదర్శించింది తెలిసిందే. ఇప్పటికైన అక్రమ మద్యం అమ్మకాలపై ప్రజలు దండెత్తకముందే అధికారులు స్పందించి కఠినమైన చర్యలు తీసుకుంటారా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తారా చూడాలి.

## ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతే

(మొదటి పేజి తరువాయి)

లేదని ప్రశ్నించారు. తూతూ మంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారు, స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదన్నారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమే అన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోంది, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలన్నారు. 52 శాతం బీసీలు ఉన్నారని 2014 లోనే కేసీఆర్ లెక్క తేల్చారు కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందని ఆరోపించారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంటును తప్పుదోవపట్టించారని, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు, 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించింది. కేసీఆర్ పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదు. రైతులను నీరిచ్చే తెలివి లేదు కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని హితవు పలికారు. ఆడపిల్లలు స్కూటీలు, మహిళలకు 2500 ఏమయ్యాయి ?మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. అర్హులకు వెంటనే ఇళ్లు ఇవ్వాలి,రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ?రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారు, అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని అభినందించారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ కవిత ఎంపిగా ఉన్నప్పుడు నియోజకవర్గం విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. బతుకమ్మ పండుగను, తెలంగాణ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన ఘనత కవితది అన్నారు. కవిత నేతృత్వంలో మరోసారి జగిత్యాల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ నాయకులు రమణా రావు, బాపు రెడ్డి, దేవేందర్ నాయక్, ఒల్లెం మల్లేశం, దయాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1979 – 81లో ఇంటర్ విద్యార్థులు సోమవారం హుజురాబాద్ క్లబ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తమ గురువులను గుర్తు చేసుకుని ఘనంగా సన్మానించారు. 45 సంవత్సరాల తర్వాత తాము కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అప్పటి జ్ఞాపకాలను వారు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిరంశెట్టి వీరయ్య, ఆత్మరావు, పాపయ్య, మల్లారెడ్డి, పూర్వ విద్యార్థులు ఎండి. మక్బూల్ హుస్సేన్, గోపాల్ రావు, రాజేందర్, ప్రభాకర్, జనార్ధన్ రెడ్డి, ఉమాపతి, మల్లికార్జున రావు, శ్రీనివాస్, రాధ, యు. రాజయ్య, రాధ, కిషన్, విప్లవదత్ శుక్ల, రాజశేఖర్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 121 దరఖాస్తులు

## - అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 121 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 50, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 12, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి ఆరు, వ్యవసాయ శాఖ, ఉపాధి కల్పనా శాఖలకు 5 చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్ళపల్లి, ముస్తాబాద్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయానికి మూడు, వైద్య కళాశాల, డిఆర్డిఓ, మిషన్ భగీరథ, ఎంపీడీవో కోనరావుపేట, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, ఏడి మైన్స్, జిల్లా వైద్యాధికారి, డిపిఆర్ఈ, ఈవో రాజ రాజేశ్వరాలయం వేములవాడ, నీటిపారుదల, జిల్లా ఎస్పీ కార్యాలయం, వేములవాడ మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో గంభీరావుపేట, ఇల్లం తకుంట, ఎల్లారెడ్డిపేట రిజిస్టర్ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సర్వేను సంపూర్ణంగా చేపట్టాలి

## - బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్

**సూర్య వేములవాడ**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా, పటిష్టవంతంగా,సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేధని, ఆధార బాధరగా చేపట్టిన సమగ్ర సర్వే తప్పుల తడకగా మారి గతంలో ఉన్న బీసీ జనాభా 51 శాతం కంటే పెరుగాల్సింది పోగా, ప్రస్తుత సర్వేలో 5 శాతం తగ్గించి, 46 శాతం చూపించడం చాల విడ్డూరంగా ఉందని వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన బీసీ నేతల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పూర్తిగా అసమగ్రంగా ఉన్నందున మల్లీ శాస్త్రీయంగా రీసర్వే చేయడం ఒక్కటే మార్గం అని ప్రభుత్వానికి నరేందర్ సూచన చేశారు.బీసీ బిడ్డల బలిదానాలవలన,త్యాగాలవలన తెలంగాణ వచ్చిందని అలాంటిది బీసీల జనాభ తగ్గిస్తే రిజర్వేషన్లతో పాటుగా సంక్షేమ కార్యక్రమాలు తగ్గుతాయని నరేందర్ అన్నారు. జిల్లాలో బీసీ సాధికారిత సంఘం కార్యక్రమాలు రూపొందించుటకై కార్యక్రమాల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్గా తంగేలపెల్లి మండలంకు చెందిన కందుకూరి రామాగౌడ్ను నియమించడంతో పాటుగా, జిల్లాలోనీ అన్ని బీసీ కులాను, బీసీ కమిటీలను సమన్వయ పరుస్తూ, రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు నిర్వహించుటకుగాను జిల్లా స్థాయిలో బీసీ సాధికారిత సంఘం పక్షాన సమన్వయ కమీటీని కూడ ఏర్పాటు చేయడం జరిగిందని నరేందర్ అన్నారు. గాజుల బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తీగల శేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గుజ్జీ తార జిల్లా మహిళ అధ్యక్షులు, పడిగెల మానస జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, మెరుగు జల జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి, ఆంకారపు మహేష్ జిల్లా యువత అధ్యక్షులు, గుజ్జె శివరాం జిల్లా యువత ప్రధాన కార్యదర్శి, తూపుకారి సత్తయ్య పట్టణ అధ్యక్షులు, ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులతో పాటుగా వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇట్టి సమన్వయ కమిటీలో ఉంటారని పొలాస నరేందర్ తెలిపారు.

### సౌ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో

# వరి పంటలో ఆరు-తడి పద్ధతిపై అవగాహన సదస్సు

**సూర్య ఇల్లంతకుంట**



సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామంలో వ్యవసాయ అధికారుల సహకారంతో సౌ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో వరిపంటలో ఆరు తడి పద్ధతి పైన రైతులకు అవగాహన, వరిలో ఆరు-తడి వ్యవసాయం వాడుక పద్ధతుల ఉపయోగాలు – గూర్చి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సౌ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ & సీ.ఈ .ఓ పొట్లపల్లి సూరజ్ తేజ పాల్గొని రైతులకు వరి పంటలో మిథేన్ అనే విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్ గూర్చి తెలియజేస్తూ, దానిని తగ్గించేందుకు రైతులు అందరు ఆరు-తడి పద్ధతి ద్వారా వ్యవసాయం చెయ్యాలని, దానివల్ల రైతులకు నీరు ఆదా, తెగుళ్ళు, వేరు కుళ్ళు తెగుళ్ల తగ్గడం, భూసారం, దిగుబడి పెరగడం, రైతులకు తక్కువ ఖర్చు తో ఎక్కువ దిగుబడి, వివిధ లాభాల గూర్చి తెలియజేయడం జరిగింది.అదేవిదంగా కార్యక్రమంలో DAATT సెంటర్ కరీంనగర్ నుంచి డా.మదన్ మోహన్ రెడ్డి, డా. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరి పంటలో వచ్చే మార్పులు, తద్వారా వెలువడే కాలుష్యం గురించి దానిని ఆరు-తడి పద్ధతి ద్వారా అరికట్టే విధానాన్ని రైతులకు వివరించారు.కోషర్ క్లైమేట్ ఇండియా ప్రై. లి. నుంచి శ్రావణ్ మాట్లాడుతూ ఆరు-తడిలో రైతులకు ఉపయోగాలు, పద్ధతి అవలంభించే విధానం పైప్ ఇంస్టాల్ చేసుకుని వాటర్ ని ఎలా కంట్రోల్లో పొలానికి పెట్టాలి, అని రైతులకు చెప్పడం జరిగింది.వేములవాడ డివిజన్ ఏ డీ ఏ రామారావు మాట్లాడుతూ రైతులు యూరియా, ఇతర రసాయినిక ఎరువుల వాడకం తగ్గించడం కోసం, మొత్తాదులో వాడకం గుర్చి అద్భుతంగా చెప్పారు, ఆయన మాట్లాడుతూ వరిలో రైతులు ఎరువు వాడకం, ఫెస్టిసైడ్ వాడకం వల్ల వచ్చే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ రంగంలో ఆరుతడి పద్ధతి లో సౌ అండ్ రీప్ కంపెనీతో కలసి పనిచేయ్యాడనికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మొదటి నుండి ప్రోత్సాహం అందించిన సీ హెచ్ రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు,ఏఈఓ లలిత, ప్రతినిధులు సుధాకర రావు, సౌ అండ్ రీప్ కంపెనీ సీ ఓ ఓ మురలీధర రావు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్ స్వప్న, కే హేమంత్,నెల్లి శ్రీనివాస్, టీం లీడర్స్, ఎగ్జిక్యూటివ్లు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

## - ఇద్దరు వ్యక్తుల రిమాండ్

**సూర్య గంభీరావుపేట**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వం సరాపరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మడానికి ఇద్దరు వ్యక్తులు సోమవారం రేషన్ బియ్యాన్ని యాక్టివా వాహనంలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు తనిఖీ చేయగా ఒక క్వింటాల్ రేషన్ బియ్యం లభ్యం కావడంతో ఈ మేరకు బియ్యాన్ని, యాక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకుని కొత్తపల్లి గ్రామానికి చెందిన దిడ్డి స్వామి, రాజుపేట గ్రామానికి చెందిన మురికి శ్రీనివాస్లపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామని ఎస్సై వివరించారు.

# బీరప్ప ఆలయ నిర్మాణంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు, కొడుముంజ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిగుర్ల పర్శరాములు, ఉపాధ్యక్షుడు వట్టేల బక్కయ్య, కుల సంఘం పెద్ద మనుషులు గుంటి పర్షయ్య, సెక్రెటరీ రాజం ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కదిరే రాజు, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కన కయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, గుర్రం విద్యాసాగర్తో పాటు కాంగ్రెస్ నాయకులు, శ్రీ కృష్ణ కురుమ యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన నియామకాలు

- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు
- బిజెపి మండల ఉపాధ్యక్షుడు మాడుగుల లింబాద్రి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ పిట్ల నాగరాజును సోమ వారం మండల ప్రధాన కార్యదర్శి ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా మాడుగుల లింబాద్రిని ఎన్నుకున్నారు. వారికి నియామక పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు మాట్లాడుతూ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ప్రతి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి నాయక్, బీజేవైఎం యువ మోర్చా మండల అధ్యక్షుడు బండారి మహేష్, దిశా కమిటీ మెంబర్ బట్టు పీర్య, బానోత్ శ్రీనివాస్ నాయక్, లాకావత్ రాజు, బోడ వెంకటి, కంటం రవి, మామిండ్ల మోహన్, విష్ణు, రజనీకాంత్, భానోత్ రాజు, అజ్మత్, తౌటు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీల వారిగా ఓటర్ లిస్టు ప్రచరణ

## - ఎంపీడీవో జయశీల

**సూర్య బోయినపల్లి**



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల వారిగా ఓటర్ లిస్టు ప్రచురణా. అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అతారిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీమా జయశీల సోమవారం ప్రచురించారు. ఇట్టి కార్యాక్రామములో ఎంపీఓ శ్రీధర్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది

**సూర్య వేములవాడ**



మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్లతో కలసి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిరుద్యోగులు, పట్టభద్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలి

**- అకాల వర్షాలను ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**- యాసంగి వరి ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాబోయే యాసంగి 2024-25 యొక్క వరిధాన్యం కొనుగోలు సంబంధించిన సన్నద్ధతపై అదనపు కలెక్టర్ బి.ఎస్ లతతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమర్థవంతమైన ప్రణాళిక రూపొందించి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు పారదర్శకంగా కొనసాగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రతలు తీసుకొనే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, వివిధ జిల్లా స్థాయి శాఖాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్య జగిత్యాల అర్బన్**

స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కు ప్రజావాణి లో మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిల జనాభాను తగ్గించి చూపుతూ కులగణన చేపట్టారు. గతంలో బిసిలు 56% ఉంటే ప్రస్తుతం సర్వేలో 46% చూపించి బిసిల జనాభాను తగ్గించారు. కులగణనను, బిసిల జనాభాను ఎందుకు తక్కువ చేసి చూపించారు. గత సమగ్ర కుటుంబ సర్వేలో లెక్కలతో పోలిస్తే ఇప్పుడు బిసిల జనాభా ఎందుకు తగ్గింది. తెలంగాణలో 3.32 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరే కాకుండా 62 లక్షల మంది ఒకటవ తరగతి నుండి 17 ఏళ్ల వయసు వారు ఉన్నారు. వీరందరితో కలిపి 4,33,29,722 బిసిలు ఉన్నారు. కానీ కులగణన సర్వేలో తక్కువ చూపించారు. కావున సర్వే జరగని ప్రాంతాల్లో తిరిగి రీసర్వే జరిపించాలని బిసి సంఘం డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బిసిలు ఉన్నారు. తమిళ నాడు సలహాలు కేంద్రాన్ని ఒప్పించి బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించి దానికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కామా రెడ్డిలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బిసిలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి. బిసిలకు బిసి ఫెడరేషన్లు బిసి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి బిసి లకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించి అంతరించిపోతున్న బిసి కుల వృత్తులను ఆదుకోవాలి. సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆలయాల వార్షికోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని స్థానిక అయ్యప్ప, జ్ఞాన సరస్వతి మాత ఆలయంలో ఆలయ అర్చకులు త్రిపాఠి,గౌతం శర్మ గార్ల వైదిక నిర్వహణలో అయ్యప్ప, సరస్వతి అమ్మవారి మూల విరాట్ కు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాల క్రితం మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ కర్ర కమల ములచే అయ్యప్ప సరస్వతి మూర్తులు ప్రతిష్టించబడి ప్రతిఏటా అయ్యప్ప జాతర,శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక పూజలు, అక్షరాభ్యాసాలు, అన్నదా నాలు నిర్వహిస్తున్నామని ఆలయాలు నిత్య పూజలతో అలరారుతున్నాయని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా 60 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న ప్రహరీ గోడ, అర్చకులకు,సిబ్బందికి అలాగే స్వాములకు నిలయం కొరకు నిర్మాణ పనులకు దాతలు సహకరిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తోట రాజు, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్,నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ,సహాయ కార్యదర్శి శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి, గెల్లె శ్రీనివాస్, చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు గడ్డం మధు, గాజంగి లక్ష్మీపతి, నీలి శ్రీనివాస్, అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం పాల్గొన్నారు.





## ప్రభుత్వ గుర్తింపు కార్డుల కోసం టాపింగ్ టెస్ట్

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామానికి చెందిన ఏడుగురు, డబ్బా గ్రామానికి చెందిన ఇద్దరికి, యామాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు గీత కార్మికులు గుర్తింపు కార్డు కొరకై జగిత్యాల జిల్లా పట్టణంలో దరఖాస్తు చేసుకోగా సోమవారం రోజున టాపింగ్ టెస్ట్ నిర్వహించాడానికి మెట్పల్లి ఆబ్కారి శాఖ ఎస్సై సందీప్ రావు నేతృత్వంలో గోధూర్ గ్రామానికి వచ్చి టాపింగ్ టెస్ట్ ను నిర్వహించారు. ఆ టెస్టుల్లో 9 మంది గీత కార్మికులు తమ ప్రతిభను కనపరిచారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు సుభాష్ గౌడ్ మాట్లాడుతు ఇబ్రహీంపట్నం పరిధి గ్రామాల్లో ఉన్న గీత కార్మికులు గుర్తింపు కార్డు లేకపోతే నన్ను సంప్రదించాలని కోరారు. మీకు గుర్తింపు కార్డు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్, గోదురు గ్రామ గీత కార్మికుల సభ్యులు చెట్ల జోగేశ్వర్ గౌడ్, చెట్ల శ్రీనివాస్ గౌడ్, చెట్ల రవి గౌడ్, కట్ట పెద్దల నరసయ్య, కట్ట రవి, భువనగిరి శ్రీనివాస్ గౌడ్, అఖిల్, చరణ్ గౌడ్, కుంట విజయ్ గౌడ్, బాలరాజ్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సోమవారం పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. వెంట బీర్పూర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జగిత్యాలలో నిర్వహించిన ఎన్నికల్లో ఎన్నికైన సందర్భంగా సెంట్రల్ ముస్లిం కమిటీ సభ్యులు మత పెద్దలు, స్థానికులు ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్ ఎన్నికైన సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈద్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జమీల్ అహ్మద్ మాట్లాడుతూ తను గతంలో చేసిన సేవలకు గుర్తించి మరోసారి ఎన్నుకున్న సందర్భంగా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**సూర్య రాయికల్**

రాయికల్ పట్టణంలోని బస్తీ దవాఖానా,ఉప వైద్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయానుకూలంగా సిబ్బంది అందరూ విధులు నిర్వహించాలని ఆయన సూచించారు.క్షయ వ్యాధి నివారణకు పెద్దల బిసిజి టీకాకు అర్హులను గుర్తించి ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఈ ఓ సాగర్ రావు, పర్యవేక్షకులు ఇల్లెందుల శ్రీనివాస్, ఏ. శ్రీని వాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

**సూర్య ఇబ్రహీంపట్నం**

శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం కేశపూర్ నందు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించబడుతాయి. తొలి రోజు బుధవారం ఉదయం మల్లికార్జున స్వామి పల్లకి ఊరేగింపుగా వెళ్లి వీరన్న గుట్ట వద్ద తలంబ్రాలు కలుపుకొని మళ్ళీ పల్లకిలో మల్లికార్జున దేవస్థానానికి వచ్చి మల్లికార్జున స్వామి, మాండాలమ్మ, కేతమ్మతో కళ్యాణం జరుగును. తదుపరి సాయంత్రం 6 గంటలకు ప్రజలందరూ బోనాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి కోడే మొక్కలు, బెల్లంతో తులాభారం సమర్పించి రాత్రి 10 గంటలకు రథయాత్ర జరుగును. రెండవ రోజు గురువారం ఉదయం జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం మరియు రాత్రికి రథయాత్ర ఉండును. మూడవరోజు ఒగ్గు కళాకారులు చే రాత్రికి మల్లన్న ఒగ్గు కథ తెలుపును. తదుపరి స్వామి వారి మొక్కుకున్న వారు అగ్నిగుండంలో నడిచి మొక్కులు తీర్చుకొని అగ్నిగుండాలు జరుపబడును.



## జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్

**సూర్య కొడిమ్యాల**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ TUWJ -h143 కి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా అడ్లగట్ట గంగాధర్ ను నియామిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్‌ను కొడిమ్యాల మండల నాయకులు అభినందించారు. యూనియన్‌లో జిల్లా స్థాయి పోస్ట్ ఇచ్చినందుకు గర్వకారణంగా ఉందని కొడిమ్యాల యూనియన్ సభ్యులు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గంగాధర్ మాట్లాడుతు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టెంజు అధ్యక్షులు అంజుగౌడ్‌లకు ప్రత్యేకంగ కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించడం గర్వకారణంగా ఉందని యూనియన్ బలోపేతానికి ఎల్లా వేళల ముందు ఉండి కృషి చేస్తానాని జర్నలీస్ట్ హక్కుల కోసం పోరాటంలో ముందు ఉండి పోరాడతనని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



# సింగరేణిలో డైరెక్టర్ల ఎంపికకు వీడిన సందిగ్ధం

**- డైరెక్టర్(ఆపరేషన్స్)గా ఎల్ వి, డైరెక్టర్(పిపి)గా కొప్పుల - ఎట్టకేలకు ముగిసిన డైరెక్టర్ల ఎంపిక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో డైరెక్టర్(ఆపరేషన్స్)గా శ్రీరాంపూర్ జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టం (ప్రాజెక్ట్ ప్లానింగ్)గా అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రెండు పోస్టులకుగాను 10 మంది జీఎంలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ ఎండి.సుశీల్ కుమార్, సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం తో పాటు ఇతర అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. జీఎంలు దుర్గం రామచందర్(మణుగూరు), ఎల్.వి.





సూర్యనారాయణ(శ్రీరాంపూర్), కొప్పుల వెంకటేశ్వర్లు (అడ్రియాల), జీ.దేవేందర్ (మందమర్రి), సాయిబాబా(పీపీ), తివారి, దోనకొండ లలిత్ కుమార్(ఆర్జీ-1), కృష్ణయ్య( ఇల్లందు), కందుకూరి రఘు కుమార్ ( బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం), కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి( రెస్క్యూ జీఎం) ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. గత 4 నెలల క్రితం డైరెక్టర్(ఆపరేషన్స్)గా ఉన్న ఎన్.వి.కె. శ్రీనివాస్ విషయంలో ఎలాంటి సమాచారం బయటకు పొక్కలేదు.కాగా ఈ పోస్టుపై ఉన్న ఉత్కంఠ ముగిసిపోయింది. డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి పదవీకాలం జనవరి-31వ తేదీ వరకు ఉండగా జీఎం పోస్టుకు జూలై-31వ తేదీ వరకు గడువు ఉంది. ముందస్తుగానే ఆయన తన రాజీనామా లేఖను సిఅండ్ఎండి నేనావత్ బలరాంకు అందించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఒక పోస్టు కు ఐదుగురు జీఎంల చొప్పున రెండు పోస్టులకు 10 మంది జీఎంలను ఇంటర్వ్యూలకు పిలిచారు. ఈ విషయంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న సస్పెన్షన్ విడింది.

## పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు
# పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు, సీనియర్ జర్నలిస్టు పీవీ రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ, రాంనగర్, రత్నాపూర్ లో 30 మంది నిరుపేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు, ఉపాధి కార్మికులకు, విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. పలువురు కేకులు కట్ చేశారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావును స్థానికులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజ సంపత్, టి.ఆర్.ఎస్ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్ రావు, బత్తిని ప్రశాంత్(రాం నగర్), మాజీ వార్డ్ సభ్యులు బొంగరాల రవి, సందవేన కుమార్, జక్కుల ఆశాలు, బొగే సతీష్,మన్నాల రాహుల్, దాసరి



మల్లి, ధర్ముల సాయి, మైలారం శ్రీనివాస్, ముక్కెర సతీష్, మేకల రాంచందర్, కత్తి మహేష్, సోమరపు కనకయ్య, చెల్కల ఆదిత్య, ఓరం అనిల్, బెజ్జల ఓం ప్రకాష్, మామిడి వీరయ్య, ఎలుక కుమార్, వేముల రాజు, కట్టేకోల ఓదెలు, ఇజ్జగిరి సంపత్, ముక్కెర మణిదీప్, పున్నం మని తేజ,బుదరపు వినయ్, కట్ట సంపత్, ముదుసు నర్సయ్య,ముక్కెర సతీష్, బుద్దుల తిరుపతి, బుద్ధుల రవి, రొడ్డ శ్రీనివాస్, తన్నీరు ప్రదీప్, ఆర్మీ సాయి, పోకిరి సత్యం, జర్నలిస్టులు బుర్ర తిరుపతి, పొన్నం శ్రీనివాస్, చిందం రమేష్, జె.ఆర్ ప్రవీణ్, చింతం కిరణ్, చిలుక సురేష్, మల్యాల రమేష్, కాపార్తి వెంకటేష్, పోలు మదుకర్, పబ్బా మొగిలి, తదితరులు పాల్గొన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియంలో వాలి వాల్ క్రీడాకారులు జర్నలిస్టు పీవీ రావు జన్మ దిన వేడుకల సందర్భంగా క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డా.బొద్దుల జగన్, సూదుల ఐలయ్య, అవునూరి శ్యామ్, పోరాండ్ల శ్రీకాంత్, బుద్దుల తిరుపతి, రవి, రోడ్డా శ్రీనివాస్, తన్నీరు ప్రదీప్, ఆర్మీ సాయి పోకిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.



# కలంతో కలలను నిజం చేసుకోండి

**- లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ**

**- క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**





రామగిరి మండలం కలవచర్ల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సహకారంతో పరీక్ష సామాగ్రి మరియు కెరీర్ గైడెన్స్ సంబంధించిన వివరాలతో కూడిన చాట్‌ను పంపిణీ చేయడం జరిగింది. క్లబ్ ప్రెసిడెంట్ మొలుమురి శ్రీనివాస్, గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో కీలకం. పాఠాలను కేవలం చదవడం కాకుండా దాని యొక్క భావాన్ని, సారాంశాన్ని అర్థం చేసుకుంటే పరీక్షలు రాయడానికి సులువుగా ఉంటుందని, అలాగే జీవితంలో పరీక్ష ఫలితాలు వాటి ర్యాంక్‌లు ముఖ్యం కాదని, మనం తీసుకునే నిర్ణయాలె మన జీవితాన్ని నిర్ణయిస్తాయన్నారు. కలంతో మీ కలలను సహకారం చేసుకొవలని కోరుతూ పరీక్షల్లో పది పాయింట్లు సాధించిన వారికి లయన్స్ క్లబ్ తరపున నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని తెలిపారు. అనంతరం క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య, యోగా నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని దీనికి పిల్లల తల్లి దండ్రులు సహకారం ఎంతో ముఖ్యమని, నైపుణ్యం పెంచుకొని, ఉపాధ్యాయుల సహకారం తీసుకొని మంచి ప్రణాళికతో ముందుకు సాగుతూ ప్రతిభ కనబరిస్తే విజయం మీ సొంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్,తీగల శ్రీధర్ మరియు పాఠశాల హెడ్ మాస్టర్ శోభన్ రావు, సిబ్బంది, సత్యమూర్తి, సత్యనారాయణ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నియామకం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘ మండల అధ్యక్షులుగా మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామానికి చెందిన కలవేన రవి నియామకమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘ జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కలవేన రవిని నియమిమిస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం కలవేన రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మూడో కన్నుకు మరమ్మత్తులు

**సూర్య మంథని**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అంటారు.నేరాల చేదన,ఆధారాల సేకరణ కోసం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు అభివృద్ధి పనుల కారణంగా పలు ప్రదేశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వైర్లు తెగిపోతుంటే, పలు ప్రాంతాల్లో కోతులు వాటిని కొరికేస్తుండటంతో పోలీసులు వాటిని మరమ్మత్తు చేపిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మంథని పట్టణంలోని కాటారం పెద్దపల్లి ప్రధాన రహదారి పెట్రోల్ పంప్ చౌరస్తా వద్ద గల సిసి కెమెరాలను సోమవారం స్థానిక మంథని పోలీసుల ఆధ్వర్యంలో మరమత్తులు చేయించారు.



# విలాసవంతం... మద్యానికి బానిసై...

**- మేకలు ఎత్తుకెళ్లిన యువకులు - పట్టుకున్న పోలీసులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విలాసవంతమైన జీవనం... మద్యానికి బానిస... మద్యం పార్టీలు.. ఇవన్నీ కావాలంటే డబ్బులు కావాలి...మరి కష్టం చేసే ఆలోచన లేదు.. మరి ఎలా సంపాదించాలి...ఒకటే మార్గం దొంగతనం...ఇవి వారి ఆలోచనలు. నలుగురు కలిసి తాళాలు వేసి ఉన్న ఇండ్లే వారి టార్గెట్...ఈ క్రమంలో మండలం లోని మల్యాల గ్రామంలో బొల్లి రాజయ్య ఇంట్లోకి ప్రవేశించి వారు ఉండడంతో బయట ఉన్న మేకలను దొంగలించారు. ఈ మేకలను చొప్పదండికి తరలించారు. మళ్ళీ వారు గంగారాం వస్తుండగా కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ గంగారం క్రాస్ రోడ్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నారు.వారితో పాటు దొంగలించబడిన 5 మేకలను స్వాధీనపరచుకున్నట్లు ఎస్సై వెంకట్ తెలిపారు మిగిలిన దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. అరెస్టు చేసిన వారిని దొంగలను కోర్టులో హాజరు పరిచి కోర్టులో హాజరు పరిచి మిగతా వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు.

# బీసీ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన బీసీ నేతలు

**సూర్య మంథని**



మంథని మున్సిపాలిటీలో బీసీ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొటికారి కిషన్ జీ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంథని మున్సిపల్ పరిధిలో ఐదు గుంటల స్థల ఇచ్చేందుకు మున్సిపల్ పాలక వర్గం తీర్మానం చేశారని, అంతకు పూర్వం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షలు కేటాయించారని, ఆ నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, నాయకులు కుడుదుల వెంకన్న, బీసీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ అంశంపై వర్క్ షాప్ ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఫిక్సిడీటీ వారి ఆధ్వర్యంలో ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ పై వర్క్ షాప్‌ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ నితిన్ మాట్లాడుతూ కళాశాలలో ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ ప్రోగ్రాంకి సంబంధించి అత్యాధునిక ప్రయోగశాలలు కల్పించబడ్డాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు,మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ.నవత మాట్లాడుతూ ఫిక్సిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాప్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండె పోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కవ్వంపల్లి అనిల్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన అనిల్ సేవలను మర్చిపోలేమన్నారు ఆయన వెంట టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తానిపర్తి మోహన్ రావు, నాయకులు బాసంపల్లి వినోద్,కవంపల్లి బాపయ్య, రాజేష్, న్యాతరి ప్రవీణ్, రామ్ రెడ్డి, సత్తిరెడ్డి, పోచయ్య ఉన్నారు.

# మామిడి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని రైతువేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటలలో ప్రస్తుతం చేపట్టే సస్య రక్షణ చర్యలపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాస వ్యవసాయ క్షేత్రం కీటక విభాగ శాస్త్రవేత్త స్వాతి మాట్లాడుతూ తేనె మంచు పురుగు రాకుండా తయోమెతోక్సిమ్ 4గ్రాములు లేదా ఫిప్రోనిల్ 20 ఏం.ఎల్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 4ఏం.ఎల్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పొలాస తెగుళ్ల విభాగ శాస్త్రవేత్త బలరాం మాట్లాడుతూ బూడిద తెగులు ఆశిస్తే హేక్సకొనాజోలు 20 ఎమ్.ఎల్. 10 లీటర్ల నీట్లో కలిపి స్ప్రే చేయాలని బంక తెగులు రాకుండా ట్రైకోడర్మా విరిడే భూమిలో వేయాలని తెలిపారు. అనంతరం ఉద్యాన శాఖ శాస్త్రవేత్త స్వాతి మాట్లాడుతూ పిందెలు బఠాణి సైజు దశలో ప్లానోఫిక్స్ 2ఏం.ఎల్, 10 లీటర్ల నీటిలో కల్పి స్ప్రే చేయడం ద్వారా పిందెలు రాలడాన్ని అరికట్టవచ్చన్నారు.చెట్లకు కంపోస్ట్,యూరియా, పోటాష్ ఎరువులు ఇవ్వాలని,పిందెలు నిమ్మకాయ సైజు దశలో 13-0-45 1కే.జి 100 లీటర్ల నీటిలో కల్పి స్ప్రే చేయడం ద్వారా కాయ సైజు త్వరగా పెరుగుతుందన్నారు.పిందె దశలో సక్రమంగా నీటి తడులు అందించాలని,లేదా డ్రిప్ ద్వారా ఇవ్వాలన్నారు.మామిడిలో కోత అనంతరం జనుము లేదా జీలుగ వేసి దున్నినట్లయితే భూమి సారం పెరుగుతుందని,పూత దశలో తేనెటీగల పెంపకం కూడా చేబడితే అధిక శాతం పిందెలు కడతాయని తెలిపారు.కొత్తగా పండ్ల తోటలు పెట్టె రైతులకు మామిడి, జామ, నిమ్మ, బొప్పాయి,అరటి,డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలకు ఏం.ఐ.డి.హెచ్ పథకం ద్వారా రాయితీ ఇవ్వబడునని తెలిపారు.భూపతిపూర్ గ్రామంలోని మామిడి తోటలను,ఆలూరు గ్రామంలోని పుచ్చ తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ప్రతినిధి రాజేష్, డ్రిప్ కంపెనీ ప్రతినిధి తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

# ముదిరాజులం ఐక్యంగా ఉంటేనే లక్ష్యం నెరవేరుతుంది

- ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏలోకి మార్చేంతవరకు పోరాటం ఆగదు
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శ హన్మాండ్లు

**సూర్య గంభీరావుపేట**



ముదిరాజులు ఐక్యంగా ఉంటూ పోరాటం చేస్తేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, ముదిరాజులను బిసి-డి గ్రూప్ నుండి బీసీఏలోకి మారుస్తారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శ హన్మాండ్లు అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో సోమవారం గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్ అధ్యక్షతన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్ష పాలకవర్గ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా పాలకవర్గానికి మండల సంఘం పాలకవర్గానికి గ్రామ శాఖ అధ్యక్షులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు, జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాములు మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలంటే అందరూ ఐక్యంగా ఉండాలని అన్నారు. ఐక్యమత్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. గత 30 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తేనే తన సామజిక వర్గానికి న్యాయం జరిగిందని అదే స్పూర్తితో ముదిరాజు కుల బంధువులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీచేసిన అందరం ఒకటై గెలిపించుకోవాలని సూచించారు. ఫిషరీస్ జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల ముదిరాజులకు మత్స్య పారిశ్రామిక సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఇంతవరకు సభ్యత్వం తీసుకుని వారు సరైన పత్రాలను అందిస్తే సభ్యత్వం వచ్చేలా కృషి చేస్తామని అంతేకాకుండా మత్స్య పారిశ్రామిక శాఖ నుండి వచ్చే పథకాలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు బీసీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి ముదిరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివంది దేవేందర్ కార్యదర్శి పెరుమల్లి రమేష్ ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు ముచ్చర్ల ఆనందం పిట్ల నర్సయ్య రమ్మి రావు పేట సంఘం అధ్యక్షుడు పిట్ల నర్సయ్య అన్ని గ్రామాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

- ప్లాస్టిక్ సంచులు వద్దు బట్ట సంచులే ముద్దు
- కమీషనర్ తిరుపతి

**సూర్య, కోరుట్ల టౌన్**



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని, వీటిని వాడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి అన్నారు. పట్టణంలోని బేకరీ, స్వీట్ హౌస్, పలు దుకాణాలలో మున్సిపల్ ఆదేశాల మేరకు అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమా రుగా 16,000/- రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను పూర్తిస్థాయిలో నిషేధం చాలని, ప్లాస్టిక్ సంచులు వద్దు, బట్ట సంచులే ముద్దు అని, దుకాణదా రులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామన్నారు. వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణాల వద్దనే తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది జగదీష్, రాజు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

- భారిగా హాజరైన భక్తులు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు రెండు రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మహా నివేదన తీర్థప్రసాదాలు బలి హారణము సేవా కాలం కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకన్న, అర్చకులు, మాజి జడ్పీటిసి పుణుగోటి ప్రశాంతి, మాజి ఎంపిపి మెన్నేని స్వర్ణలత,మండల ప్రజలు పాల్గొన్నారు. కాగా ఈనెల 12 బుధవారం రోజున స్వామివారి రథోత్సవం ఉంటుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని అధికారులు సూచించారు.



## బీసీలకే సర్పంచ్ రిజర్వేషన్ కేటాయించాలి

**సూర్య,రాయికల్**

మండలంలోని మైతాపూర్ గ్రామంలో బిసి జనాభా అధికంగా ఉన్నందున రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవి బీసీలకే రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గ్రామ బీసీ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో 60 శాతం బీసీలు ఉన్నందున,సర్పంచ్ రిజర్వేషన్ బీసీలకే ఇవ్వాలని వారు తెలిపారు. గత కొన్ని దఫాలుగా తమ గ్రామంలో బిసి రిజర్వేషన్ రాలేదని,60 శాతం మంది బిసి కులాలకు చెందిన వారు ఉన్నందున,అలాగే ప్రభుత్వం సైతం బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు తమ గ్రామానికి బీసీ సర్పంచ్ రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్ ను కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నయకులు శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా గొడుగు సంజీవ్
- మండల ఉపాధ్యక్షుడిగా దొంతరవేణి లింబాద్రి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ మండల అధ్యక్షులుగా గొడుగు సంజీవ్, మండల ఉపాధ్యక్షులుగా దొంతనవేణి లింబాద్రి, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నూతన కార్యవర్గా నేను పోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ అబివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ సమావేశం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల ఇంచార్జి ఎన్వీ సుభాష్ హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కాంగ్రెస్ నేతల కలయిక

**సూర్య వేములవాడ**



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వూట్కూరి నరేందర్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా వేములవాడ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, పులి రాంబాబు, ముప్పిడి శ్రీధర్, ఉమేందర్ నాయకులు పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమెందర్ గౌడ్, పీర్ మహమ్మద్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వూట్కూరి నరేందర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**సూర్య ఎండపల్లి**



తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయక పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొమ్ము రాంబాబు,బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంత రావులు విమర్శించారు. సోమవారం ఎండపల్లి మండల ప్రెస్ క్లబ్ (ఐజేయూ)లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఆర్థిక పరిస్థితి సాకు తో హామీలు అమలు చేయలేక పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణన లో బీసీల జనాభా తక్కువ చేసి చూపించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని రాబోయే ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంచికట్ల రవి, ఉపాధ్యక్షులు గోపన వేణి గంగాచలం, దర్శనాల మహేందర్ పాల్గొన్నారు.

## నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మాజి జడ్పీటిసి ప్రశాంతి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం సందర్భంగా సోమవారం కొడిమ్యాల మాజి జడ్పీటిసి పుణుగోటి ప్రశాంతి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ప్రత్యేకంగా దర్శనం చేసుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మాజి జడ్పీటిసి పుణుగోటి ప్రశాంతి మాట్లాడుతూ నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం సందర్భంగా ప్రత్యేకంగా దర్శనం చేసుకున్నామని కొడిమ్యాల మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు సంతోషంగా ఉండే విదంగా చూడాలని రైతులు పాడి పంటల తొ సుఖసంతోషాలతో ఉండే విధంగా ప్రతి ఒక్కరిని స్వామి వారు ఆశీర్వదించాలని నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని వేడుకున్నామని తెలిపారు.

# ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి

**- ఉద్యమ నాయకుడు అశోక్ కుమార్ ను గెలిపించండి - ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పిలుపు**

**- టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




టిఎస్ యుటిఎఫ్, ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ టిపిటిఎఫ్ టీచర్లఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ సోమవారం ఎన్టీఆర్ విగ్రహం నుండి వందలాది మంది మద్దతు దారులతో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేసి నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో నల్గొండ ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, తిరుపతి,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి, వెంకట్, అన్ని రకాల గురుకులాల రాష్ట్ర బాధ్యులు, టిఎస్ ఎమ్మెస్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్గొండ ప్రస్తుత టీచరు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగం మీద,ఉపాధ్యాయుల సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపాలని ఉపాధ్యా యులకు పిలుపునిచ్చారు. నల్గొండ నియోజకవ ర్గంలో గత ఆరేండ్లుగా టీచర్ల, విద్యారంగ సమస్యల మీద పోరాడానని, నల్గొండలో మరొక మారు నేను గెలుస్తున్నానని నాకు తోడుగా గత 30 ఏళ్లుగా నిజాయితీగా నీతిగా ఉపాధ్యాయ



విద్యారంగా సమస్యలపై పోరాడిన వై అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అశోకుని గెలిపించాలని ఉపాధ్యాయు లకు పిలుపునిచ్చారు. కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమాన మైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20% నిధులు కేటాయించేలా ఉద్యమిస్తానన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతు కగా ఉంటానన్నారు విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్య లపై రాజీలేని పోరాటం చేస్తానని ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపా ధ్యాయుల యజెండాగా పని చేస్తానని ఉపాధ్యా యులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించా లని కోరారు. టిపిటిఎఫ్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ చావ రవి మాట్లాడుతూ గతంలో కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఉపాధ్యా యులకు మోసం చేస్తున్నారన్నారు ఈ నియోజక వర్గంలో ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విద్య వ్యాపారులకు టికెట్లు ఇచ్చి డబ్బుతో ఓట్లు కొందామని వస్తు న్నారని ఉపాధ్యాయులు వారికి ఈసారి బుద్ధి చెప్పాలన్నారు కరీంనగర్ నియోజకవర్గంలో వై అశోక్ కుమార్ గెలుపు విద్యార్థిలకు ఉపాధ్యాయు లకు విద్యారంగానికి అనివార్యత అని తెలిపారు ర్యాలీ, సమావేశాల్లో, TPTF, TS UTF, TGJLA-475, SCSTUS-TS, BTF, KGBV&URSW, TSMSTF, TS WRE ISW; TTWREISW, MJPTBC WREISW, TGMREISW, TGREISW, TTATS, SCSTUS, SCSTU, All University Contract Teachers Union. నాయకులు సిహెచ్ అనిల్ కుమార్, నన్నెబోయిన తిరుపతి,చావ రవి, ఏ వెంకట్, సురేష్,కొమ్ము రమేష్,కొంగుల వెంకట్, కొండయ్య, జాడి రాజన్న, సురేష్ కుమార్,ప్రవీణ్ కుమార్,నరేందర్ రెడ్డి,ఎల్లయ్య,ప్రకాష్ రావు, నరసింహారెడ్డి, హను మాన్లు, వేణుగోపాల్,రాములు,కొండల్ రెడ్డి, రాజేందర్, రామచంద్రం, రఘునందన్, శ్రీనివా సులు,రాజమల్లు, తిరుపతి రెడ్డి,రవీందర్, లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి,లక్ష్మయ్య యాదవ్, శ్రీనివాస్,భుజంగరావు,రావుల రమేష్,విజయ్, బోగ రమేష్, దామెర రాజయ్య, ఎస్ కవిత, శాంతి కుమారి, సత్యానంద్, గోల్కొండ శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## ఎంపీ గడ్డం వంశీ కృష్ణ జన్మదిన వేడుకలు

**సూర్య ఓదెల**

మండలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో స్థానిక ఎంపీ గడ్డం వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పి వంశీకృష్ణ ఆయురారోగ్యా లతో సుఖసంతోషాలతో ఉండాలని, వంశీకృష్ణ నాయకత్వంలో పెద్ద పెల్లి జిల్లాని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని మల్లికార్జున స్వామి కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరవేణి శంకరయ్య,కందుల సదాశివ్,మామిడి శెట్టి శంకరయ్య, కందుల అశోక్, సామ రాజేందర్,పలకల సాగర్, వేల్పుల సదాశివ్, మద్దూరి మల్లయ్య, దివాకర్,రమేష్, గట్టు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు

**- జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ దేవి సింగ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కుష్టి వ్యాధికి ప్రారంభ దశలోనే తగు చర్యలు తీసుకుంటే ఆ వ్యాధిని నివారించవచ్చని జిల్లా పారామెడికల్ అధికారి దేవి సింగ్ అన్నారు. సోమవారం మండలం లోని వెన్నంపల్లి గ్రామంలో విద్యార్థులకు కుష్టి వ్యాధిపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా దేవి సింగ్ మాట్లాడుతూ మొద్దు బారిన మచ్చలు ఏర్పడి స్పర్శ లేకపోవడం, శరీరం రాగి వర్ణంలో ఉండి పాలిపోయినట్టు ఉండడం, మచ్చలపై చెమటలు రాకపోవడం తదితర సమస్యల ఉంటే కుష్టి వ్యాధిగా నిర్ధారించించవచ్చు అన్నారు. కుష్టి వ్యాధికి సంబంధించి మందు లు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో దొరుకుతాయి అన్నారు. ప్రభుత్వ ప్రజా ఆరోగ్యశాఖ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టి వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన, హెచ్ఈ ఓ లక్ష్మణ్, ఏఎన్ఎం శైలజ, ఆశా కార్యకర్తలు రజిత, అరుణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ్లొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టులో సి-గ్రూప్ టెండర్ లోని కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజే శారు. మ్యాన్ పవర్ టెండర్ లో పెనాల్టీ ఉండటం మూలంగా కాంట్రాక్టర్స్ టెండర్స్ వేయకుండా ఉన్న సందర్భంగా మ్యాన్ పవర్ టెండర్ కాలపరి మితి అయిపోయి కొన్ని నెలలుగా కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున వీరికి మాస్టర్ బేస్ లో టెండర్ తీసుకొని కార్మికులకు తిరిగి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గని మేనేజర్ రామారావు, సేఫ్టీ అధికారి, ఆఫీస్ వెల్ఫర్ ఆఫీసర్ మురళి తో పాటు కార్మికులు ఓదేలు, సంపత్, సది, సదానందం, రాజయ్య, రవితేజ, సతీష్, శ్రావణ్, రవి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బంది పెడుతున్న సింగరేణి డివైడర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని మార్కెట్ రోడ్‌లో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన డివైడర్ ఇబ్బంది పెడుతుంది. మార్కెట్ రోడ్డులో ఏర్పాటు చేసిన డివైడర్ పైకి లారీ చొచ్చుకొని పోయింది. ఎవరికైనా డీ కొడితే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేది. దీంతో తృటిలో ప్రమాదం తప్పింది. కావున ఇప్పటికైనా యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మురికి కాల్వ ఇలా... రోడ్డుపై నడిచేది ఎలా.?

**- మురికి కాల్వ లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు**

**సూర్య, రాయికల్**





రాయికల్ మండలంలోని మూటపల్లి గ్రామంలో మురికి కాల్వ చెత్తతో నిండిపోవడంతో మురికి నీరు మొత్తం రోడ్డుపైకి రావడంతో మురికి కాల్వ ఇలా ఉంటే రోడ్డుపై నడిచేది ఎలా అని గ్రామస్తులు అధికారులను ప్రశ్ని స్తున్నారు.గ్రామంలో కొత్తపేట వెళ్లే రహదారికి ప్రక్కన మురికి కాలువ లేకపోవడంతో గృహాల నుండి వచ్చే మురికి నీరు మొత్తం రోడ్డుపైకి రావ డంతో వాహన చోదకులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇట్టి సమస్యపై గ్రామ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల, జిల్లా అధికారులు స్పందించి మురికి నీరు సమస్యను శాశ్వతంగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని,మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇట్టి విషయమై గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా గ్రామంలో మురికి కాల్వ సమస్య ఉన్నది వాస్తవమేనని,కానీ మురికి కాలువ నిర్మాణానికి సరిపడా నిధులు లేవని,నిధుల మంజూరి కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు చేపట్టి మురికినీరు నిల్వ ఉండకుండా చూస్తామని తెలిపారు.

## నాటుసారా తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు

**సూర్య,రాయికల్**

జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం, అమ్మడం, రవాణా చెయ్యడం, నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ తెలిపారు.రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులయినా, చొప్పరి నరేష్, చొప్పరి బుచ్చన్నలపై కేసులు నమోదు చేసి,రాయికల్ తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేయడమైనదని,కానీ వారు బైండోవర్ని అతిక్రమిస్తు మరల గుడుంబా అమ్మడంతో వారిని రాయికల్ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో వారికీ చెరో 50,000/-(యభ్బైవేల రూపాయలు) జరిమానా విధించగా,నిందితులు సోమవారం రోజున జరిమానా చెల్లించి, జరిమానా కట్టిన రశీదును తమకు అందజేసినట్లు సీఐ తెలిపారు.

## పోలీసు,ఆర్మీ ఉచిత శిక్షణకు భారీ స్పందన

**- ముఖ్య అతిథులుగా మై విలేజ్ షో అంజి మామ, చందు, డైరెక్టర్ శ్రీకాంత్**

**సూర్య జగిత్యాల**



ఎర్త్ ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వ హించే ఉచిత ఆర్మీ శిక్షణ కొరకు శ్రీ గీత విద్యాల యం పాఠశాల గ్రౌండ్ లో సోమవారం ఎంపిక కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి 50 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులైన ఫౌండర్ కలవేణి శ్రీనివాస్, డైరెక్టర్ మంగళంపెల్లి రాజు, ముద్రబోయిన రాజు, ట్రైనర్ అనిల్ తో పాటు ముఖ్య అతిథులుగా మై విలేజ్ షో క్రియే టర్ శ్రీకాంత్, ప్రముఖ నటుడు అంజిమమా పాల్గొని ఈ కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకొని దేశ రక్షణ రంగంలో కీలకమైన స్థానాల్లో ఉద్యోగం చేయాలని తెలిపారు.

## ఘనంగా ఎంపీ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదిన వేడుకలను పెద్దపల్లి మజీద్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వ హించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తూ, తాత వెంకటస్వామి ఆశయాలను ముందుకు తీసుకుపోతూ ఎంపీ ముందు కు వెళుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశాఖ ట్రస్ట్ ద్వారా పలు గ్రామాలలో తాగునీటికి బోర్లు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బెంచీలు వితరణ చేస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మస్రత్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బండారి సునీల్ గౌడ్, సజ్జాద్, మసూద్, కాజా, నల్లగొండ కుమార్, బాలసాని సతీష్, దేవరకొండ రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


### భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

### - మద్దతు ప్రకటిస్తూ ప్రతిజ్ఞ చేసిన ట్రస్మా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ట్రస్మా బలపరిచిన అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు భారీ ర్యాలీతో వెళ్లి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ జిల్లాలోని పద్మనాయక కళ్యాణ మండపం నుండి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు చాలా ప్రత్యేకమైన రోజుగా గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి ట్రస్మ బలపరిచిన యాదగిరి శేఖర్ రావు




నామినేషన్ వేసిన శుభ సందర్భంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ముకుమ్మడిగా యాదగిరి శేఖర్ రావుని ఎమ్మెల్సీగా



గెలిపిస్తామని ప్రతిజ్ఞ పూనారు. శేఖర్ రావు కోసం నేను సైతం అంటూ కతం తొక్కిన ప్రైవేట్ పాఠ శాలల యాజ మాన్యాలు టీచర్లు ఇది కామన్ మ్యాన్ కి కార్పొరేట్ మ్యాన్ కి జరుగుతున్న ఎలక్షన్స్ అని పట్టబద్రుల ఆలోచించి మీ ఆకిట్లో ఉండే వాడినని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టభద్రుల భవిత నిర్మాణానికి నాంది పలకాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, సెక్రెటరీ ఐ.వి రమణ రావు, ట్రెజరీ జయసింహ గౌడ్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు,కరీంనగర్ పట్టణ సెక్రటరీ బొమ్మ శ్రీకాంత్ గౌడ్ ,శ్రీనివాస్ పట్టణ ట్రెజరీ 33 జిల్లాల ట్రస్మా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ట్రెజరీలు వైయస్సార్ యూత్ అధ్యక్షులు కేతన్ రావు, హర్షిత్ రావు,వెంకీ, నిఖిల్,అక్షయ్, అశోక్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతా

### - బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానని,కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. అనంతరం ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని



మాట్లాడారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు . ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి



ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు.. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరావు, ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు పోలి సత్యనారాయణ నరేంద్ర రావు కృష్ణవేణి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల కట్టడి కి ప్రత్యేక వారియర్‌లు

### - ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్

### - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాల కట్టడికి తెలం గాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీ.ఎస్.సి.ఎస్.బి)



ఆదేశాల మేరకు సైబర్ వారియర్ లను ను నియమిస్తున్నట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సైబర్ వారియర్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం జరిగింది. సైబర్ నేరాలను సమర్థవంతంగా నిరోధించడానికి, పరిష్కరిం చడానికి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.. సైబర్ వారియర్ అందుబాటులోకి వస్తారని తెలిపారు. సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్.సి.ఆర్.పి) లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహనా కల్పించడం జరుగుతు ందని తెలిపారు. పోలీస్ స్టేషన్, టీఎస్‌సీఎస్‌బీ మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని, శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్ లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు. సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్.సి.ఆర్.పి పోర్టల్ లో గాని, దగ్గర లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తామని సీపీ హామీ ఇచ్చారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని, మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీపీ సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## సిద్ధమైన గ్రామపంచాయతీ ఓటర్ లిస్టులు

### - - హుజురాబాద్ మండలంలో 35,907 మంది ఓటర్లు

**సూర్య, హుజురాబాద్.**

త్వరలో పంచాయతీరాజ్ సంస్థలకు ప్రభుత్వం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నారు. హుజురాబాద్ మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 35,907. కాగా ఓటర్ల నమోదుకు మరింత సమయం ఉండడంతో ఈ సంఖ్య మారే అవకాశం ఉంది. హుజురాబాద్ మండలంలో గతంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం కొత్తగా కందుగుల గ్రామంలోని ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీగా ప్రభుత్వ మార్చడంతో దాని పేరు అంబేద్కర్ నగర్ గా పెట్టారు. గ్రామాల వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. అంబేద్కర్ నగర్ గ్రామంలో 703 ఓటర్లు, బత్తులపల్లి గ్రామంలో 444 ఓటర్లు, చెల్పూర్ గ్రామంలో 4549 ఓటర్లు, చిన్న పాపయ్యపల్లి గ్రామంలో 665 ఓటర్లు, ధర్మరాజు పల్లి గ్రామంలో 1541 ఓటర్లు, జూపాక గ్రామంలో 14 96 ఓటర్లు, కందుగుల గ్రామంలో 23 60 మంది ఓటర్లు, కాట్రపల్లి గ్రామంలో 15 79 మంది ఓటర్లు, మాందాడి పల్లి గ్రామంలో 542 మంది ఓటర్లు, పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో 28 57 మంది ఓటర్లు, రాజు పల్లి గ్రామంలో 962 మంది ఓటర్లు, రాంపూర్ గ్రామంలో 27 62 మంది ఓటర్లు, రంగాపూర్ గ్రామంలో 15 65 మంది ఓటర్లు, శాల



పల్లి బి ఇందిరానగర్ గ్రామంలో 17 62 మంది ఓటర్లు, సింగపూర్ గ్రామంలో 22 12 మంది ఓటర్లు, సిరిసపల్లి గ్రామంలో 26 99 మంది ఓటర్లు, తుమ్మనపల్లి గ్రామంలో 20 30 మంది ఓటర్లు, వెంకట్రావు పల్లి గ్రామంలో 1090 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 17,235 మంది ఓటర్లు పురుషులు కాగా,18,672 మంది ఓటర్లు మహిళ లు ఉన్నారు.

# ప్రయాణ కష్టాలు..

కరీంనగర్ బస్టాండ్ నుండి నిత్యం వేలాది మంది రాష్ట్ర రాజధానితో పాటు చుట్టూ ఉండే ప్రధాన నగరాలకు ప్రయాణాలు సాగిస్తుంటారు. మామూలు రోజుల్లో నే సమయానికి బస్సులు లేక ఇబ్బంది పడే ప్రయాణికులు సోమవారం ఎమ్మెల్సీ నామి నేషన్ ర్యాలీతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా ప్రధాన రహదారుల గుండా బస్టాండ్ కు వచ్చే బస్సులను దారి మళ్లించడంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా రెండు గంటలకు పైగా బస్టాండ్ లో బస్సుల కోసం ప్రయాణికులు నిరీక్షిస్తూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు..



- సూర్య ఫోటోగ్రాఫర్.. కరీంనగర్



### టీవీవీపి ఆసుపత్రుల కాంట్రాక్టు కార్మికుల జీతాలకై

# ఫిబ్రవరి 19న కమిషనర్ కార్యాలయం ముట్టడి

### - కమిషనర్ కు నోటీసు అందజేసిన ఏఐటీయూసీ

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రావలసిన ఏడు నెలల జీతాలు వెంటనే చెల్లించనిచో ఈనెల 19వ తేదీన కమిషనర్ కార్యాలయం ముట్టడించి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం నరసింహా తెలియజేశారు. నేడు కార్మికులతో కలిసి టీవీవిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కు ఇచ్చిన వినతి పత్రంలోవారు ఈ విషయమని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 21 తేదీన కమిషనర్ కు ఒక మారు లెటర్ ఇచ్చి కార్మికుల జీతాలు చెల్లించనిచో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రతిరోజు రాష్ట్రంలోని అన్ని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో కార్మికులు ఒక గంట నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని కార్మికుల జీతాలు చెల్లించడంలో అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం, కాంట్రాక్టర్లు ఎవరికి వారే అన్న తీరుగా వ్యవహరిస్తూ కార్మికుల కష్టాన్ని చూడటం లేదని వారు ఈ సందర్భంగా దుయ్యబట్టారు. పేద కార్మికులు నెలల తరబడి జీతాలు చెల్లించకుండా ఏ విధంగా విధులకు హాజరవుతారని తమ కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటికిరాయిలకు కార్మికులు అనేక ఇబ్బందుల్ని పడుతున్న వారి బాధను పట్టించుకునే నాధుడే లేకుండా ఉన్నారని వారు అన్నారు. కార్మికుల శ్రమ ని ఒకవైపు కాంట్రా క్టర్లు దోచుకుంటూ తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని ఆ జీతాలు సైతం నెలలకు తరబడి చెల్లించక పోవడం తీవ్ర అన్యాయమని కార్మికులని చిన్నచిన్న తప్పులకే తొలగిస్తున్నటువంటి కాంట్రాక్టర్లు నెలల తరబడి జీతాలు చెల్లించక ఉంటే కార్మికులు ఏ విధంగా ఉద్యోగాలు చేయాలో ప్రభుత్వం ఆలోచించాలని వారు వివరించారు. ప్రభుత్వం వెంటనే బిల్లులు రిలీజ్ చేసి కార్మికులకు జీతాలు చెల్లించనితో తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నెల 19వ తేదీన కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కార్మికులు జీతాలకై పోరాటం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వం వెంటనే దీనిని సవరించి కార్మికులకు ప్రతినెల జీతం, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరాజ్యం తులసి పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

### - ప్రజావాణి ఫిర్యాదులు :30 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 30 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, ఆర్డీఓ లు మధుసూదన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మనోవికాస పాఠశాలకు బస్సును అందజేసిన ఎల్ఐసి జోనల్ మేనేజర్

### - అనంతరం ఆధునికరించిన డివిజనల్ కార్యాలయం ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జీవిత బీమా సంస్థ ఎల్ఐసి తన సామాజిక బాధ్యతలో భాగంగా గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ పథకం కింద మనోవైకల్యం కలిగిన వ్యక్తుల శ్రేయస్సు కోసం ఏర్పడిన సంఘం %్రూవీజుచీజూ్రా% ఆధ్వర్యంలో కరీంనగర్లో నడుస్తున్న మనోవికాస్ ప్రత్యేక పాఠశాలకు 24 లక్షల విలువచేసే 32 సీట్ల బస్సును స్థానిక డివిజనల్ కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో దక్షిణ మధ్య జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అందజేశారు. అనంతరం ఆధునికరించిన డివిజనల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. 2006 సంవత్సరంలో ఏర్పాటుచేసిన గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ కార్యక్రమం కింద సామాజిక ప్రయోజనం చేకూరే అనేక కార్యక్రమాల్ని ఎల్ఐసి నిర్వర్తిస్తోందని ఈరోజున మానసిక వైకల్యం ఉన్న పిల్లల సంక్షేమం కోసం పనిచేస్తున్న మనోవికాస పాఠశాలకు ఈ బస్సును అందజేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ సంవత్సర కాలంలో ఎల్ఐసి కరీంనగర్ తరపున అందిస్తున్న మూడవ బస్ ఇది అని, భవిష్యత్తు కాలంలో మరిన్ని వితరణ కార్యక్రమాలు చేపడుతామని ఆయన హామీ ఇచ్చారు. స్వచ్ఛంద సంస్థ ఇన్చార్జి పరమేశ్వర్ మాట్లాడుతూ 1988లో కేవలం ఐదుగురు తల్లిదండ్రులతో ఏర్పడిన నాటినుండి లాభాపేక్ష లేకుండా నడుస్తున్న మనోవికాస పాఠశాల మరియు వృత్తి విద్య కేంద్రం నేడు 45 మంది పిల్లలకు ఆశ్రయమిస్తుందని 23 మంది ఉపాధ్యాయులతో నడుస్తోందని మా సేవా కార్యక్రమాల్ని గుర్తించి ఎల్ఐసి వారు 24 లక్షల విలువచేసే బస్సును అందజేయడం చాలా సంతోషమని తెలియజేస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ వి ప్రసాదరావు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కార్యాలయ ఆధునీకరణను అత్యంత వేగవంతంగా పూర్తిచేసి ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చిన జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ కి, చీఫ్ ఇంజనీర్ స్వామికి, కార్యాలయ ఇంజనీర్ శేషుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎం ఆర్ కె శ్రీనివాస్ సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా క్లాస్ వన్ అధికారుల సంఘం నాయకులు రాజేందర్ శ్రీహర్ష, వికాసాధికారుల సంఘం నాయకులు వాసుదేవరెడ్డి కమలాకర్, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామ్మోహన్రావు వామన్ రావు సూర్య కళ బసవేశ్వర్ అనుపమ శ్రీలత , ఓబీసీ సంఘం నాయకులు రవీందర్ సత్తయ్య, సి ఎస్ టి సంక్షేమ సంఘం నాయకులు సుభాష్ కుమార్ హరి లతోపాటు మేనేజర్లు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డే తో బాధితుల సమస్యల పరిష్కారం

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే తో ప్రజల సమస్యల పరిష్కారం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గ్రీవెన్స్ డే బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీ దారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించాలన్నారు. చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఈనెల 12న వీణవంక సెక్షన్ లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**సూర్య, వీణవంక**

జమ్మికుంట సబ్ డివిజన్ లోని వీణవంక సెక్షన్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి గోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకాని కన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 వరకు స్వీకరించబడునని అన్నారు. కావున టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని టెక్నికల్ మెంబర్ రమేష్, ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ రామ రావు లు కోరారు.

## మద్యం బాటిల్ లో చెత్త చెదారం

### - నిర్లక్ష్యంగా వైన్స్ యజమాని సమాధానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో మందాకిని దుర్గా వైన్స్‌లో ఓ విక్రయదారుడు మద్యాన్ని కొనుగోలు చేయగా అందులో చెత్తాచెదారం కనబడింది. ఇదేమిటని సదరు వినియోగదారుడు షాపు యజమానిని అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. వరంగల్ రోడ్ లోని మందాకిని దుర్గా వైన్స్ లో ఓ యువకుడు మద్యాన్ని కొనుగోలు చేయగా అందులో చెత్తా చెదారం ఉండడం లీక్ కావడం గమనించి షాపు యజమానిని ప్రశ్నించగా నాకు ఎలాంటి సంబంధం లేదని ఎవరితో చెప్పుకున్న పర్వలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. వినియోగదారుడు వీడియో తీస్తుంటే అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యం వినియోగదారుల కు నాణ్యమైన మద్యాన్ని అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతి ప్రదానం

**సూర్య గంగాధర**



మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీసన్ 3 టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన క్రికెట్ క్రీడాకారులకు నాయకులు ముద్దం నగేష్ బహుమతి ప్రధానం చేశారు. నేరెళ్ల జగదీష్ టీం విజయం సాదించారు. హోరహోరి ఆడిన మ్యాచ్ లో 34 పరుగుల తేడాతో ఘన విజయం సాధించగా సారబుడ్ల ప్రశాంత్ రెడ్డి టీం రన్నరప్ గా నిలిచింది. టోర్నమెంట్ కి స్పాన్సర్స్ గా గంగాధర మాజీ వైస్ ఎంపీపీ కర్ర బాపు రెడ్డి క్రీడాకారులకి నూతన ఉత్సహన్ని నింపారు . మ్యాచ్లకి ఆర్గనైజర్లు గా లంకదాసరి మహేష్, దోమకొండ శ్రీకాంత్, దోమకొండ మారుతీ, బందరకంటి మధు గార్లు వ్యహరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఇ వినోద్ క్రీడాకారులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# అతివలకు ఆసరా సఖీతో భరోసా

## - వేధింపులపై తక్షణ స్పందన - అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్ 181
## - కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్

**సూర్య జగిత్యాల**

నిత్యం ఏదో ఒక చోట ,ఏదో ఒక సంఘటనలో మహిళలు బాధితులు కుమిలి పోతున్నారు.వీటిలో గృహ హింస ,పని చేసే చోట లైంగిక వేధింపులు, అత్యాచారాలు, మహిళలు,పిల్లల అక్రమ రవాణా,యాసిడ్ దాడులు, వరకట్నం వేధింపులు, కిడ్నాప్, చీటింగ్ కేసులు ఉంటున్నాయి.ఇలాంటి సమయంలో పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు పలువురు చొరవ చూపడం లేదు. వీరికి అండగా నిలవాలనే ఉద్దేశ్యం తో తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో సఖీ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో 26 ఏప్రిల్ 2019 న అప్పటి కలెక్టర్ శరత్ దీన్ని ప్రారంభించారు.ఈ కేంద్రానికి సీఈవో గా అటుకుల జాన్సన్, గౌరవ సలహాదారుగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్,అడ్మిన్ గా మనీలా,పర్యవేక్షకులుగా జిల్లా సంక్షేమ అధికారి నరేశ్ వ్యవహరిస్తున్నారు. మూడేళ్ళు అద్దె భవనం లో సరైన సౌకర్యాలు లేక కొనసాగిన ఈ కేంద్రం నూతన స్వంత భవనం దరూర్ క్యాంపులో 28 జులై 2023 న గత రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మహిళలు క్లిష్ట సమయాల్లో తగిన సలహాలు,కౌన్సెలింగ్,అవసర సలహాలు అందుకుంటున్నారు. సఖీ కేంద్రం అడ్మిన్ మనీలా,గౌరవ సలహాదారు హరి అశోక్ కుమార్,సఖీ సిబ్బంది గ్రామాల్లో,పట్టణాల్లో మహిళలకు హక్కులు,చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు.




**సఖీ కేంద్రం సేవలు ఇవి**

సఖీ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం ఒకే చోట బాధిత మహిళలకు అన్నివసతులు,రక్షణ తో కూడిన సేవలు అందజేయడం. ఇక్కడ కౌన్సెలింగ్, పోలీస్, న్యాయ, వైద్య, సహాయం లభిస్తుంది. అవసరం ఉన్న మహిళలకు తాత్కాలిక వసతి సౌకర్యాలు ఉంటాయి. ఏ చిన్న కష్టం వచ్చినా మహిళలు హెల్ప్ లైన్ నెంబర్.181 ద్వారా సఖీ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఇది 24 గంటలు పనిచేస్తుంది. దంపతులను వేర్వేరుగా ,జంటగా కౌన్సెలింగ్ నిర్వహించి ,కలహాలకు కారణాలు తెలుసుకొని తగిన సలహాలు,సూచనలు ఇస్తూ అవసరం అయిన సహాయం అందిస్తూ విడిపోయే జంటలను ఒక్కటిగా చేస్తున్నారు.

### సఖీ కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

**- సఖీ అడ్మినిస్ట్రేటర్ లావణ్య**



సఖీ కేంద్రాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాలకు,అన్ని రంగాలకు చెందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. సఖీ కేంద్రానికి వస్తున్న భాధితులకు అండగా ఉంటున్నాము.అవగాహన సమావేశాలు నిర్వహిస్తు న్నాము.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా సంక్షేమఅధికారి డాక్టర్ బి.నరేష్.ల ఆదేశాలు పాటిస్తూ ముఖ్యముగా మా కేంద్ర గౌరవ సలహాదారు,సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తో ప్రతి కేసుల్లో అవసరమైన సలహాలు ఎప్పటికప్పుడు తీసుకోవడం మా సఖీ కేంద్రానికి ఎంతో ఉపకరిస్తుంది. మహిళా చట్టాలు సద్వినియోగం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు,181 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచారం నిర్వహిస్తున్నాము.

### పకడ్బందీగా సఖీ కేంద్రాల నిర్వహణ

**- హరి అశోక్ కుమార్ న్యాయవాది ,సఖీ గౌరవ సలహాదారు.,సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు.**



దేశం లోని ఏ రాష్ట్రంలో లేని రీతిగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పకడ్బందీగా సఖీ కేంద్రాల నిర్వహణ అతివలకు భరోసా నిస్తున్నది. బాధిత మహిళల వివరాలను ఈ కేంద్రంలో గోప్యంగా ఉంచుతారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్ పర్యవేక్షణ లో ఈ జగిత్యాల జిల్లా సఖీ కేంద్రము సీఈవో అటుకుల జాన్సన్, అడ్మిన్ లావణ్య ,సిబ్బంది కృషితో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలవడం భాధితులకు భరోసానిస్తున్నది.

### పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి లైసెట్టి హరికృష్ణ**

**సూర్య కరీంనగర్ టౌన్**



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం న్యాయవాది లైసెట్టి హరికృష్ణ సోమవారం నాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో సోమవారం ఆయన నామినేషన్ వేశారు.నామినేషన్ అనంతరం హరికృష్ణ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన నిరుద్యోగ సమస్య, ఉద్యోగ అవకాశాల కల్పన, పట్టభద్రులకు ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్ల అమలు, విద్యారంగంలో నాణ్యమైన బోధన, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించి, వారి హక్కుల కోసం పోరాడడమే కాకుండా ప్రభుత్వ విధానాలలో పట్టభద్రుల ప్రయోజనాలకు ప్రాధాన్యత లభించేలా చేస్తానన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, వ్యవసాయ రంగంలో పట్టభద్రుల పాత్ర, పారిశ్రామిక రంగంలో నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని హరికృష్ణ పేర్కొన్నారు. పట్టభద్రుల విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు, విదేశీ విద్య అవకాశాలపై మార్గదర్శకత్వం వంటి కార్యక్రమాలను చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే పట్టభద్రుల సంక్షేమానికి ప్రత్యేక నిధుల కేటాయింపు, ఆర్థిక సహాయం, ప్రత్యేక శిక్షణా కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై కూడా దృష్టి సారిస్తానని తెలిపారు. శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకగా నిలుస్తానని హామీ ఇచ్చిన ఆయన, తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని హరికృష్ణ తెలిపారు.

### అత్యుత్తమ ట్రైనర్ పర్ఫార్మర్ అవార్డు అందుకున్న సత్యరాజ్

**సూర్య హుజురాబాద్**

గంపా నాగేశ్వర్ రావు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ, ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ లో అత్యుత్తమ ట్రైనర్ పర్ఫార్మర్ అవార్డ్ ను హుజురాబాద్ కి చెందిన జర్నలిస్ట్ చిలుకమారి సత్యరాజ్ అందుకున్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 189వ బ్యాచ్ ట్రైనింగ్ హైదరాబాద్ లోని మినర్వా గ్రాండ్ స్టార్ హోటల్లో రెండు రోజుల పాటు నిర్వహించారు. అందులో పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్ మెంట్ స్కిల్స్ నేర్పించారు. ఈ ట్రైనింగ్ లో సత్యరాజ్ అత్యుత్తమ పర్ఫార్మర్ గా అవార్డును, సర్టిఫికెట్ ను ప్రముఖ మెజీషియన్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డర్ చొక్కాపు వెంకట రమణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన ఇంచార్జి కేవి సురేష్ కుమార్, త్రినాథ్ దాసరి, మెంటార్ శ్రీనిధి, కో ఆర్డినేటర్ మోహన్ పాటిల్ లకు, అలాగే నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధంరావూరి, ఇంపాక్ట్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వర్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలకు తెలిపారు. గత 28 సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఉచితంగా ఎన్నో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహిస్తుందని, తన వంతు సహకారంగా ప్రభుత్వ స్కూల్స్ లలో స్టూడెంట్స్ కి ఉచిత సేవలు అందించి సమాజానికి సేవ చేస్తానని సత్యరాజ్ తెలిపారు.



### న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా...

**- బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి...**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశమిస్తే , దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తెలిపారు. బిజెపి లీగల్ సెల్ అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కోర్టులో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిన్యాయవాదులను కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీల్లో అవకాశం ఇచ్చారని , ప్రస్తుతం ఎన్నికల్లో బిజెపి ఒక్క అవకాశంఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని అంజిరెడ్డి ఈ సందర్భంగా న్యాయవాదులను కోరారు. న్యాయవాదుల సమస్యల కోసం గళం విప్పుతానని , న్యాయవాదుల వెన్నంటూ ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అంజిరెడ్డి హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాదులు , బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, భాష సత్యనారాయణ రావు, శ్రవణ్ కుమార్ , బేతి మహేందర్ రెడ్డి, పెద్దపల్లి జితేందర్, సుగుర్తి జగదీశ్వర చారి, సోమిడి వేణు ప్రసాద్ , నాగసముద్రం ప్రవీణ్ ,ఉప్పరపల్లి శ్రీనివాస్, గాయత్రీ దేవి, గాజుల స్వప్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### కస్టమ్ హైరింగ్ సెంటర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు

**సూర్య గన్నేరువరం**

వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది.రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ మాజీ ప్రెసిడెంట్ జ్వాలా మధుసూదన్ రెడ్డి సహకారం, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ యాజమాన్యంతో కలిసి గుండ్లపల్లి గ్రామాన్ని ఎంచుకొని ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.కస్టమ్ హైరింగ్ సెంటర్ అనగా రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలను కిరాయికి ఇచ్చే సెంటర్. ఈ సెంటర్ లో రైతులకు అవసరమైన పనిముట్లు అందుబాటులో ఉంటాయి, వాటిని రైతులు కిరాయికి తీసుకువెళ్లి వాళ్ళ వ్యవసాయ పనులు చేసుకొని తిరిగి సెంటర్ కి అప్పగించవలసి ఉంటుంది. ఈ సెంటర్ తో సన్నా చిన్న కారు రైతుల అభివృద్ధి, గ్రామ అభివృద్ధి జరుగుతుంది అని కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, ఏఈఓ కీర్తి కుమారి, గుండ్లపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

### వైభవంగా కొచ్చగుట్ట మల్లిఖార్జున స్వామి జాతర

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో కొచ్చగుట్ట మల్లిఖార్జున స్వామి జాతర బ్రహ్మోత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ మేడలాదేవి,శ్రీకేతకి దేవి సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం ఆలయ పూజారి నాగరాజు ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. పట్నం వేసి ఒగ్గు పూజారులు ఒగ్గుకథ చెప్పారు. గ్రామప్రజలు,భక్తులు భక్తిశ్రద్ధలతోపూజలు నిరవహించారు.అనంతరం గ్రామస్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు.

### భక్తిశ్రద్ధలతో ఆంజనేయ అష్టోత్తర కలశ పూజలు

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి దేవాలయం లో సోమవారం వేద పండితులు అష్టోత్తర కలశ పూజలు శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశ పూజ ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, వేద పండితులు నందకిషోరాచార్యులు, శ్రీధర్ ఆచార్యులు పాల్గొన్నారు.



# ఏటిసి సెంటర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

## - ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం ఐటీఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం ఇక్కడి ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించిన పరికరాలు ఇప్పటికే ఐటిఐకు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే అట్టి పరికరాలను ఇన్‌స్టాలేషన్ చేసి శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఏటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్‌తో కలిసి సంజయ్ కుమార్ మొక్కలు నాటారు. ఈ పర్యటనలో ప్రిన్సిపల్ సెక్రటరీ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్ సురేందర్, ఇతర అధికారులు ఉన్నారు.

## మైనర్ బాలిక అదృశ్యం

**సూర్య, వీణవంక**

మైనర్ బాలిక అదృశ్యమైన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గందం సమ్మక్క భర్త నర్సయ్య బిడ్డ గందం శైలజ (16) ఆదివారం రాత్రి భోజనం చేసి పడుకోగ సోమవారం తల్లి తెల్లవారుజామున 3 గంటల సమయంలో లేచి చూడగా తన బిడ్డ కనిపించలేదని, చుట్టు ప్రక్కల బంధువుల ఇళ్ళ లో వెతికినా తన బిడ్డ శైలజ ఆచూకీ లభించలేదని ధరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ టి. తిరుపతి తెలిపారు.

## పూజారి రంగరాజన్ పై దాడిచేసిన దుండగులను శిక్షించాలి

**- ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచర్ల పార్థసారథి శర్మ**

**సూర్య గంభీరావుపేట**



చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచర్ల పార్థసారథి శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్చకులపై ఇలాంటి దాడులు జరిగితే ఉపేక్షించబోమని, బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి దాడులు కొనసాగితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత శర్మ సీతారాములు బిట్కూరు గోపి తదితరులు పాల్గొన్నారు.

## కాశీలో వెంకట్రావుపేట వాసి మృతి

**సూర్య కోనరావుపేట**



బీకోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కదిరే శ్రీనివాస్ గౌడ్ (45) కాశీలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాలుగు రోజుల క్రితం స్నేహితులకు కలిసి ప్రయాగ్ రాజ్ లోని కుంభమేళా కు వెళ్లారు. కుంభమేళలో స్నానం చేసి అక్కడి నుండి అయోధ్య రామమందిరాన్ని దర్శించుకొని ఆదివారం కాశీకి వెళ్లారు. కాశీలో స్వామి వారి దర్శనం కోసం క్యూ లైన్‌లో వేచి ఉండగా స్పృహతప్పి కిందపడ్డాడు.గమనించిన స్నేహితులు స్థానిక హాస్పటల్ తరలించారు.కాగా శ్రీనివాస్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ లో సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.శ్రీనివాస్‌కు భార్య మనీషా కూతురు, కుమారుడు ఉన్నారు.మృతదేహాన్ని మృతుని స్నేహితులు కాశీ నుండి అంబులెన్స్‌లో తీసుకువస్తున్నారు. మంగళవారం మృతదేహం ఇంటికి చేరుకుంటుందని తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, వీణవంక**

అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన బండారి రమేష్, ఐలవేన అఖిల్ తమ ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా అటు వైపు వెళ్లిన పోలీసులకు ఎదురు కావడంతో ఎలాంటి అనుమతులు ఉన్నాయని విచారించగా, లేవని తెలపడంతో ఆ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి పై రెండు ట్రాక్టర్లతో పాటు యజమానులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక ను తరలిస్తే కఠిన చర్యలుంటాయని ఎస్ఐ తిరుపతి హెచ్చరించారు.

## బీరప్ప ఆలయ నిర్మాణంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ హాజరై భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు, కొడుముంజ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిగుర్ల పర్శరాములు, ఉపాధ్యక్షుడు వట్టేల బక్కయ్య, కుల సంఘం పెద్ద మనుషులు గుంటి పర్షయ్య, సెక్రెటరీ రాజం ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కదిరే రాజు, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కన కయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు కత్తి కనకయ్య, గుర్రం విద్యాసాగర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, శ్రీ కృష్ణ కురుమ యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన నియామకాలు

**- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు**

**- బిజెపి మండల ఉపాధ్యక్షుడు మాడుగుల లింబాద్రి**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ పిట్ల నాగరాజును సోమ వారం మండల ప్రధాన కార్యదర్శి ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా మాడుగుల లింబాద్రిని ఎన్నుకున్నారు. వారికి నియామక పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు మాట్లాడుతూ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ప్రతి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి నాయక్, బీజేవైఎం యువ మోర్చా మండల అధ్యక్షుడు బండారి మహేష్, దిశా కమిటీ మెంబర్ బట్టు పీర్య, బానోత్ శ్రీనివాస్ నాయక్, లాకావత్ రాజు, బోడ వెంకటి, కంటం రవి, మామిండ్ల మోహన్, విష్ణు, రజనీకాంత్, భానోత్ రాజు, అజ్మత్, తౌటు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీల వారిగా ఓటర్ లిస్టు ప్రచరణ

**- ఎంపీడీవో జయశీల**

**సూర్య బోయినపల్లి**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల వారి గా ఓటర్ లిస్టు ప్రచురణా. అసి స్టెంట్ జిల్లా ఎలక్షన్ అతారిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీమా జయశీల సోమవారం ప్రచురించారు. ఇట్టి కార్యాక్రామములో ఎంపీఓ శ్రీధర్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది

**సూర్య వేములవాడ**

మెదక్-నిజామాబాద్-ఆదిలా బాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లతో కలసి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిరుద్యోగులు, పట్టభద్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## విజయవంతంగా సాగిన స్వదేశీ మేళా 5 కె రన్

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 11 నుండి 16వ తారీకు వరకు నిర్వహించ తలపెట్టిన స్వదేశీ మేళా ప్రోగ్రాం విజయవంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణకై సోమవారం రోజున పట్టణంలో నిర్వహించిన 5 కె రన్ దిగ్విజయంగా కొనసాగింది. ఇట్టి ర్యాలీ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్, కోర్టు సర్కిల్, ఐబి చౌరస్తా, గీత భవన్, ప్రతిమ మల్టీప్లెక్స్, కలెక్టరేట్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు కొనసాగింది. సుమారుగా 1400 మంది ఇట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన పిటిసి ప్రిన్సిపల్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ సుంకరి మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి చేపట్టిన మహత్తర కార్యక్రమం స్వదేశీ మేళాను సక్సెస్ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. స్వదేశీ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కంపెనీలు కూడా ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసినప్పుడే దేశం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ జి, స్వదేశీ మేళా బాధ్యులు చెలిమెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ ముక్క హరీష్ బాబు, మాధవరావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక


**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని చెర్లపల్లి(ఆర్)గ్రామంలో మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో సంఘం గౌరవ అద్యక్షుడు పుల్కం గంగన్న ఆద్వర్యంలో సోమవారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా జవ్వాజి రమేష్, ఉపాధ్యక్షుడిగా పుల్కం నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పూదరి గంగన్న, సహాయ కార్యధర్శిగా వేల్పుల రాములు, కోశాధికారిగా ఎట్టేపు నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా అమిరిశేట్టి మాదన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ, మున్నూరు కాపు సంఘం కోరకు నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘ అభివృద్ధి కోసం తోడ్పడుతామని వాగ్దానం చేశారు. మా మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీల ఎన్నికలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉయ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఇట్టావేన కుమార్ లు బ్రాహ్మణ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎండి. హకీమ్, ప్రధాన కార్యదర్శిగా మండల మల్లయ్యలు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, టీపీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, నల్ల కొండల్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, వడ్డేపల్లి కొమురయ్య, జున్నుతుల మధుకర్ రెడ్డి, అడిగోప్పల సంపత్, పోతుల తిరుపతి, వెంకయ్య, ఎలుబాక సదయ్య, సుకసి యాదగిరి, మండల రాజయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవెన సతీష్, ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని' లో ఘనంగా ఎంపీ గడ్డం వంశీ జన్మదిన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**
పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దివంగత నేత జి.వెంకటస్వామి (కాకా) కుటుంబం ప్రజాసేవ కు అంకితం కావడం గొప్ప విషయమని అన్నారు. వేలాదిమంది నిరుద్యోగులు, పేదలకు సేవలు అందిస్తున్నారని, ఎంపీ వంశీకృష్ణ కాకా అడుగుజాడల్లో నడుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని



ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్, దీటి బాలరాజు, రాచకొండ కోటేశ్వర్లు, గోవర్ధన్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీ వంశీ జన్మదినం సందర్భంగా రామగుండం లయన్స్ క్లబ్ వారు ఉచిత అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, కోశాధికారి పాకాల గోవర్ధన్ రెడ్డి, పలువురు సభ్యులు పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు కామ విజయ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమంలో కేక్ కట్ చేసి ఆశ్రమానికి నిత్యవసర వస్తువులు, బియ్యం అందజేసి పిల్లలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



## వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**
మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడికి ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలకు పిల్లలకు చీరలు, వాటర్ బాటిల్ స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ రూప హనురూప్ పాల్గొన్నారు.

## ఇంట్లో జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

### - చికిత్స పొందుతూ మృతి - ధర్మారం లో విషాదం

**సూర్య కోనరావుపేట**
ఇంట్లో జారిపడిన ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయాలైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారంలో చోటుచేసుకుంది. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన వెలిశాల అంజయ్య (48) కులవృత్తిలో భాగంగా స్థానికంగా బార్బర్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అంజయ్య సోమవారం ఉదయం ఇంట్లో నీళ్లు పడుతూ జారి



కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ప్రేవేట్ హాస్పిటల్కు తరలించారు. అంజయ్య చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతునికి భార్య సుకన్య, కుమారుడు శివ, కూతురు సహస్రలు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు అయినా అంజయ్య మృతితో కుటుంబం వీధిన పడింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గ్రీవెన్స్‌డే తో బాధితుల సమస్యల పరిష్కారం

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే తో ప్రజల సమస్యల పరిష్కారం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గ్రీవెన్స్ డే బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీ దారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించాలన్నారు. చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా వికాస పిల్లల జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**
జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికాస పిల్లల జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్ మున్సిపల్ ఆవరణలో ఘనంగా జరిగాయి. మండలంలో ఉన్న పలువురు అనాథ బాలల జన్మదిన వేడుకలు సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రతి ఏడాది అనాథ బాలలకు జన్మదినం జరపడం ఆనావాయితీగా మారింది. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ మేనేజర్ లతా ప్రతాప రెడ్డి, ఆఫీస్ స్టాఫ్ జ్యోతి, పులుగు లతా రెడ్డి, మేనేజర్ ఖజాబీ, రజిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ రావు నామినేషన్ ర్యాలీకి తరలి వెళ్లిన ట్రస్మా నాయకులు

**సూర్య, హుజురాబాద్**
కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు జిల్లా కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ ర్యాలీకి హుజురాబాద్ మండల ప్రైవేట్ పాఠశాలల యజమానులు హుజురాబాద్ నుండి సోమవారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు సుంకిశాల సంతోష్ రావు, నియోజకవర్గ కన్వీనర్ బద్దుల రాజ్ కుమార్, హన్మకొండ జిల్లా నాయకులు దేవేందర్ రావు, హుజురాబాద్ అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పారెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్ యాదవ్, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, విన్సెంట్ జార్జ్, ఏనుగు మహిపాల్ రెడ్డి, గోపాల్, వెంగల్ రావు, విజయ్ పాల్ రెడ్డి, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సగర సంఘం అధ్యక్షుడిగా గుంటి రాజయ్య

**సూర్య, వీణవంక**
తెలంగాణ సగర సంఘం కొత్తపల్లి అధ్యక్షుడిగా గుంటి రాజయ్య సగర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో సంఘం సమావేశం జరగగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కురిమిండ్ల దేవేందర్ సగర, కోశాధికారిగా గుంటి శ్రీనివాస్ సగర, ఉపాధ్యక్షుడిగా బొడిపెల్లి తిరిపతి సగర తో పాటు ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర అభినందించారు.

## మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### - 25 వేల రూపాయలు జరిమాన

**సూర్య జగిత్యాల ప్రతినిది**
జగిత్యాల జిల్లా ధర్మారం మండలం పత్తిపాక కు చెందిన లత అనే మహిళ ను హత్య చేసిన కేసులో పాత గూడూరు గ్రామానికి చెందిన బోయిని రమేష్ అనే వ్యక్తికి సోమవారంజిల్లా న్యాయమూర్తి నీలిమ జీవిత ఖైదుతో పాటు ఇరవై ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హత్యకు గురైన లతకు పాత గూడూరు గ్రామం వెల్గటూర్ మండలము కు చెందిన దేవయ్యతో వివాహం జరిగింది. లత భర్త జీవన ఉపాధి నిమిత్తం బయట దేశానికి వెళ్లేవాడు. పాత గూడూరు గ్రామానికి చెందిన బోయిని రమేష్ అను వ్యక్తి లత యొక్క ఇంటికి అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండేవాడు. జనవరి 2021 రాత్రి 11 గంటలకు సమయంలో రమేష్ లత యొక్క ఇంటికి వచ్చి, అక్కడ వారిద్దరి మధ్య గొడవ జరుగగా, దానితో రమేష్ ఆమెని చంపాలని ఉద్దేశ్యంతో ఆమెని గట్టిగా గొంతు నులిమి ఆమెను హత్య చేశాడు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ని%శీ%దితుడు అయిన బోయిని రమేష్ ను కోర్టులో హాజరు పరచడం జరిగింది.ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్ , ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ప్రేమ కుమార్ , కిషోర్ , రామచందర్ రావు ,కోటేశ్వర్ , కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్, సి ఎం ఎస్ ఎస్ ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ ఎం. కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది.



## గ్రాడ్యుయేట్స్ లసమస్యలు పరిష్కరించడంలో బిఆర్ఎస్ , కాంగ్రెస్ విఫలం

### - బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
రాష్ట్రంలోని విద్యావంతుల, నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కరించడంలో గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియం లో మార్నింగ్ వాకర్స్ ను బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేకపోయాయని, వారికి ఇస్తామన్న ప్రకటించిననిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. అలాంటి పార్టీల మోసపూరిత మాటలను , వాగ్దానాలను నమ్మవద్దన్నారు. విద్యారంగ సమస్యలు, పట్టభద్రుల సమస్యల పరిష్కారం , అభివృద్ధి కోసం ఆలోచించేది కేవలం బిజెపి యే అన్నారు. జరగబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, సాయిని మల్లేశం , వంగల పవన్ , పెద్దపెల్లి జితేందర్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, మామిడి చైతన్య, గాజుల స్వప్న, సునీత పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో యూరియ కొరత లేదు

### - జిల్లాలో తగినన్ని యూరియ నిల్వలు కలవు

### - కరీంనగర్ జిల్లా వ్యవసాయదికారి జె. భాగ్యలక్ష్మి

**సూర్య కొత్తపల్లి**
కరీంనగర్ డివిజన్ లోని డీసీఎంస్, ఆగ్రోస్, పాక్స్ డీలర్లకు సహాయ వ్యవ సాయ సంచాలకులు, కరీంనగర్ గారి కార్యాలయంలో సోమవారం రోజున సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యవసా యధికారి జె. భాగ్యలక్ష్మి



హాజరై డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతు జిల్లాలో యూరియ నిల్వలు తగినన్ని ఉన్నాయని, ప్రతి సెంటర్లో యూరి యాను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని, అలాగే సెలవు రోజుల్లో కుడ రైతులకు ఇబ్బంది కాకుండా యూరియ అమ్మాలని సూచించారు. ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశాలు ఇస్తూ, యూరియాను అవసరం మేరకు మార్కెఫెడ్ కు డబ్బులు చెల్లించి సంబంధిత వ్యవసాయదికారి ద్వార ఇండెంట్ ఇవ్వాలని అన్నారు. తదుపరి ఏడిఎ కె. రణధీర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియను అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎఓలు ఎమ్. కృష్ణ, బి. సత్యం, ఎమ్. హరిత మరియు డీలర్లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆరెస్ పార్టీ దే విజయం

### -చొప్పదండి మాజీ శాసన సభ్యుడు సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆరెస్ విజయ దంక మోగుతుందని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన నివాసం లో మాట్లాడారు. ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అవకాశం రాలేదని ఎవ్వరూ బాధపడొద్దని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ల ఎన్నికలు ఉన్నందున అవకాశాలు కచ్చితంగా వస్తాయన్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ శ్రేణులను బలపర్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీబలోపేతాని కికృషిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తల అభిప్రాయ సేకరణను బలంగా పరిణగలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు.